ప్రజాశక్తి

బుధవారం 7 ఆగస్టు 2024

8 పేజీలు

విశాఖపట్నం అనకాపల్లి

నేడే స్టాండింగ్ కమిటీ ఎన్నికలు

- 10 మంది సభ్యుల కోసం కూటమి, వైసిపి నడుమ పోటీ
- టిడిపికి సిపిఐ మద్దతు
- ఓటింగ్‌కు దూరంగా సిపిఎం కార్పొరేటర్
- మేఘాలయాలో వైసిపి, నగర శివార్లలో కూటమి కార్పొరేటర్ల శిబిరాలు

స్థాయీ సంఘం ఎన్నికల్లో భాగంగా ఓటర్ల కోసం ఏర్పాటు చేసిన ప్రవేశ మార్గం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

జివిఎంసి స్టాండింగ్ కమిటీకి బుధవారం ఎన్నికలు జరుగనున్నాయి. దీంతో ప్రధాన పార్టీల క్యాంపు రాజకీయాలు మంగళవారం ఊపందుకున్నాయి. 2024 ఎన్నికల మాదిరిగానే టిడిపి, జనసేన, బిజెపి కూటమి - వైసిపిల మధ్య పోటీ నెలకొంది. ప్రస్తుతం కార్పొరేషన్‌లో వైసిపికి 47 మంది కార్పొరేటర్లు, టిడిపి కూటమికి 49 మంది కార్పొరేటర్లు ఉన్నారు. సిపిఎం ఓటింగ్‌లో పాల్గొనదని ఆ పార్టీ 78వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు ప్రకటించారు. సిపిఎం ఏ పార్టీనీ బలపరచదని వెల్లడించారు. కార్పొరేషన్‌ను గుప్పెట్లో పెట్టుకుని ఆర్థికంగా కొల్లగొట్టడానికే పలువురు పోటీ పడుతున్నారంటూ ప్రధాన రాజకీయ పక్షాలను ఆయన ఎద్దేవా చేశారు. సిపిఐ కార్పొరేటర్ స్టాలిన్ టిడిపికి మద్దతుగా ఓటు వేయనున్నారు.

వాస్తవంగా ఏ పార్టీకి ఎంత బలం ?

జివిఎంసిలోని 98 వార్డులకు గానూ 58 మంది వైసిపి కార్పొరేటర్లు, 29 మంది టిడిపి కార్పొరేటర్లు ఉండేవారు. ఇండిపెండెంట్‌లు నలుగురు, సిపిఎం, సిపిఐ, బిజెపిలకు చెరో కార్పొరేటర్, జనసేనకు ముగ్గురు కార్పొరేటర్లు ఉండేవారు. తదనంతర కాలంలో పలువురు కార్పొరేటర్లు పార్టీల గోడలు దూకారు. 2024 ఎన్నికల్లో వైసిపి అధికారం కోల్పోవడంతో టిడిపి, జనసేన గూట్లోకి పలువురు వైసిపి కార్పొరేటర్లు వెళ్లిపోయారు. 28 మంది కార్పొరేటర్లున్న టిడిపిలోకి ఎక్కువ మంది చేరారు. మంగళవారం సాయంత్రం ఐదుగురు వైసిపి కార్పొరేటర్లు జనసేన అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరారు. వీరు విశాఖకు మంగళవారం రాత్రి వచ్చి టిడిపి ఆధ్వర్యాన విశాఖ నగర శివార్లలోగల హోటల్‌లో నిర్వహిస్తున్న శిబిరానికి నేరుగా వెళ్లనున్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు మిగతా 2లో..

సిపిఎం, సిఐటియు నాయకులకు విరాళం అందజేస్తున్న జివిఎంసి అధికారులు

కేరళ వరద బాధితులకు
సిపిఎం విరాళాల సేకరణ

వార్తలు 4లో..

చెత్త సేకరణ పక్కాగా జరగాలి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ, విశాఖ కలెక్టరేట్ : ప్రతి ఇంటి నుంచీ చెత్త సేకరణ పక్కాగా జరగాలని జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 4వ జోన్ 28వ వార్డు పరిధిలోని రామనగర్, నెహ్రూ నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ నివాసిత ప్రాంతాలలో ప్రతిరోజూ క్లాప్ వాహనాల ద్వారా చెత్త సేకరణ జరపాలని, కాలువలలో వ్యర్థాలు లేకుండా మిగతా 2లో..

జనసేనలో చేరిన ఐదుగురు వైసిపి కార్పొరేటర్లు

▶ వార్త 2లో..

23 నుంచి ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

▶ వార్త 2లో..

గంభీరం రిజర్వాయర్‌లో విద్యార్థి మృతి

▶ వార్త 3లో..

మాట్లాడుతున్న రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ అప్పారావు

విద్యార్థులపై శారీరక దండన తగదు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : విద్యార్థులపై శారీరక దండనకు పాల్పడే ఉపాధ్యాయులపై కఠిన చర్యలు ఉంటాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు తెలిపారు. నగరంలోని విశాఖ వ్యాలీ స్కూల్‌లో జాతీయ బాలల హక్కుల కమిషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి విద్యా సంస్థలో ప్రహరీ క్లబ్‌లు ఏర్పాటు చేయాలన్నారు. తరుచుగా బాలల భద్రత, రక్షణ, డ్రాపౌట్, బాల్య వివాహాలు, బాల కార్మికులు, డ్రగ్స్ నియంత్రణ మొదలగు బాలలకు సంబంధించిన అంశాలపై చర్చించి, సమస్యలను గుర్తించి, ఎలా ఎదుర్కోవాలో ప్రణాళిక తయారు చేయాలన్నారు.

రీజనల్ జాయింట్ డైరెక్టర్ విజయభాస్కర్, జిల్లా విద్యాశాఖ అధికారిణి చంద్రకళ, డైట్ ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, అదనపు ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావు, రిసోర్స్ పర్సన్లు శివలక్ష్మి, ఎం.సునీత పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ..

ఉప ఎన్నికకు పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : స్థానిక సంస్థల కోటాలో ఈ నెల 30న జరగనున్న ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నిర్వహణకు సంబంధించి పక్కా ఏర్పాట్లు చేయాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేయాలని నోడల్ అధికారులను జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. చెక్ పోస్టులు పెట్టాలని, పగలూ రాత్రీ అక్కడ సిబ్బందిని అందుబాటులో ఉంచి తనిఖీలు నిర్వహించాలని అన్నారు. ఆయా విభాగాల పరిధిలో చేయాల్సిన పనులను నిర్ణీత సమయంలో చేయాలని, ఎక్కడా ఎలాంటి ఇబ్బందీ తలెత్తకుండా ఉప ఎన్నిక ప్రక్రియ సజావుగా జరిగేలా ప్రతి ఒక్కరూ సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. కలెక్టరేట్ మీటింగ్ హాలులో రెవెన్యూ, పోలీసు, ఇతర విభాగాల అధికారులతో మంగళవారం ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఉప ఎన్నిక నిర్వహణకు సంబంధించిన పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. అనుమతులకు సంబంధించి కలెక్టరేట్‌లో సింగిల్ విండో విధానం అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను మిగతా 2లో..

మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్, చిత్రంలో జెసి మయూర్ అశోక్, కమిషనర్ సంపత్ కుమార్

మొదటి పేజీ తరువాయి..

నేడే స్టాండింగ్ కమిటీ ఎన్నికలు

నేరుగా జివిఎంసి పోలింగ్ కేంద్రంలోకి అడుగుపెడతారు. వైసిపికి చెందిన కార్పొరేటర్లు, ఎక్స్‌ఆఫీసియో సభ్యులు కలిపి 47 మంది ఓటర్లున్నారు. రెండు ఓట్లు కూటమికి అదనంగా ఈ ఎన్నికల్లో కనిపిస్తున్నాయి. వైసిపి నాయకులు వైవి.సుబ్బారెడ్డి నేతృత్వంలో నగరంలోని మేఘాలయ హోటల్‌లో వైసిపి కార్పొరేటర్లంతా ఉన్నారు.

పోలింగ్ ఏర్పాట్లలో జివిఎంసి యంత్రాంగం

బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ జివిఎంసి స్టాండింగ్ కమిటీ ఎన్నికలు జరుగనున్నాయి. ఈ మేరకు గ్రేటర్ విశాఖ నగర పాలక సంస్థ అధికార యంత్రాంగం ఏర్పాట్లలో నిమగ్నమైంది. జివిఎంసిలోని ఓల్డ్ కౌన్సిల్ హాల్‌లో ఈ ఎన్నికలు జరుగనున్నాయి. స్టాండింగ్ కమిటీకి 10 మంది సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. కాబట్టి కార్పొరేషన్‌లోని 98 మంది కార్పొరేటర్లు, ఓటర్లూ ఒక్కొక్కరూ 10 ఓట్లు వేయాలి. పోలింగ్ అనంతరం ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఫలితాలను వెంటనే ప్రకటిస్తారు.

ఉప ఎన్నికకు పటిష్ట ఏర్పాట్లు

ఆదేశించారు. జిల్లా పరిధిలోని రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయాలని, పోస్టర్లు తొలగించాలని సూచించారు. ఎక్కడా అనుమతులు లేకుండా రాజకీయపరమైన సమావేశాలు, ర్యాలీలు జరగడానికి వీలులేదని, ఎంసిసి కమిటీలు నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. జవాబుదారీతనంతో కూడిన విధానాలు అమలు చేయాలని, పారదర్శకత ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వాహనాల వినియోగం, ర్యాలీల నిర్వహణ, ఇతర రాజకీయపరమైన సమావేశాలకు తప్పకుండా అనుమతులు తీసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. ఎంసిఎంసి కమిటీ సాయంతో పత్రికలు, టీవీల్లో వచ్చే వార్తలను, కథనాలను పర్యవేక్షించాలని సూచించారు. రాజకీయపరమైన ప్రకటనలు వేయాలంటే సార్వత్రిక ఎన్నికల్లో మాదిరిగానే ఎంసిఎంసి నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు నిబంధనలను తుచ తప్పకుండా పాటించాలని, ఎన్నిక ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్, పోలీస్ జాయింట్ కమిషనర్ ఫక్కీరప్ప, డిఆర్ఒ కె.మోహన్ కుమార్, ఆర్‌డిఒ హుస్సేన్ సాహెబ్, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

చెత్త సేకరణ పక్కాగా జరగాలి

పారిశుధ్య కార్మికులచే నిత్యం వ్యర్థాలను తొలగించి, మురుగునీరు సాఫీగా పోయే విధంగా చూడాలని జోనల్ కమిషనర్ ప్రసాద్‌రావును ఆదేశించారు. నెహ్రూ నగర్ ప్రధాన కాలువను ఆనుకుని వున్న ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ పిల్లర్లకు మరమ్మతులు చేపట్టాలని, కాలువలపై ఉన్న పలకలను పూర్తిగా మూసివేయకుండా చెత్త తీసేందుకు వీలుగా పలకలను అమర్చాలని కార్యనిర్వాహక ఇంజినీరు సంతోషిని ఆదేశించారు. పలుచోట్ల కాలువ గుండా తాగునీరు పైపులను గమనించి మంచినీరు పైపులులోని నీరు కలుషితం కాకుండా నీటి పైపులు క్రమ పద్ధతిలో మార్పు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ ఝాన్సీ, టిపిఒ వినయ్ ప్రసాద్, సహాయక ఇంజినీర్ జాన్సన్ పాల్గొన్నారు.

జనసేనలో చేరిన ఐదుగురు వైసిపి కార్పొరేటర్లు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : వైసిపికి చెందిన ఐదుగురు కార్పొరేటర్లు మంగళవారం జనసేన పార్టీలో చేరారు. అమరావతిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆ పార్టీ అధ్యక్షులు పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన వారిలో ఆళ్ల లీలావతి (42వ వార్డ్), పెద్దిశెట్టి ఉషశ్రీ (43వ వార్డు), కంటిపంపు కామేశ్వరి (47వ వార్డు), పుర్రె పూర్ణశ్రీ (59వ వార్డు), బట్టు సూర్యకుమారి (77వ వార్డు) ఉన్నారు. వారితో పాటు మాజీ కార్పొరేటర్లు కోవగాపు సుశీల, బోధనపాటి ఉమామహేశ్వరరావు, శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానం మాజీ ఛైర్మన్ జెర్రిపోతుల ప్రసాద్, వైసిపి సీనియర్ నాయకులు పాపిరెడ్డి మహేశ్వరరెడ్డి, లోక్‌సత్తా మాజీ జోనల్ ఛైర్మన్ మంచిపల్లి సత్యనారాయణ ఉన్నారు. వారందరికీ పార్టీ కండువాలు వేసి జనసేన పార్టీలోకి పవన్ ఆహ్వానించారు. కార్యక్రమంలో దక్షిణ ఎమ్మెల్యే సిహెచ్.వంశీకృష్ణ శ్రీనివాస్, నగర నాయకులు ఆళ్ల శ్రీను పాల్గొన్నారు.

ఘనంగా కుష్టు శరణాలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ప్రేమ సమాజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుష్టు శరణాలయం 70వ వార్షికోత్సవ వేడుకలు డాబాగార్డెన్స్‌లోని ప్రేమ సమాజం న్యూ మీటింగ్ హాల్‌లో ఘనంగా జరిగాయి. ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ పి.దిలీప్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ సమాజం చేపడుతున్న సేవలన్నింటిలోనూ కుష్టు రోగులకు ఆశ్రయం కల్పించి, వారికి అందించే సేవలే అన్నిటికన్నా మహోన్నతమైనవని అన్నారు. సంస్థ అధ్యక్షులు బుద్ద శివాజీ మాట్లాడుతూ 1955లో ప్రేమ సమాజం ఆవిర్భావం నుంచి కుష్టు వ్యాధితో బాధపడుతున్న అనేక మంది రోగులను అక్కున చేర్చుకొని వారికి ఆశ్రయం కల్పిస్తూ, సేవలు అందిస్తోందన్నారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కె.హరి మోహనరావు, ఉపాధ్యక్షులు ఎం.హనుమంతరావు, కేశప్రగడ నర్సింహమూర్తి పాల్గొన్నారు.

ప్రసాదరెడ్డిపై విచారణ జరపండి

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ: ఆంధ్ర విశ్వ కళా పరిషత్ మాజీ వైస్ చాన్స్‌లర్ పివిజిడి.ప్రసాద్ రెడ్డి అవినీతి, అక్రమాలపై విచారణ జరిపించాలని కోరుతూ ఆంధ్రా యూనివర్సిటీ పరిరక్షణ కమిటీ నాయకులు మంగళవారం ఉదయం టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆంధ్రా యూనివర్సిటీ పరిరక్షణ కమిటీ కార్యదర్శి డాక్టర్ పొన్నాడ శ్రీనివాస్, అధ్యక్షులు సురేష్ మీనన్, నాయకులు భాను, దాసు పాల్గొన్నారు.

23 నుంచి ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ

నిర్వహణకు బృందాలను ఏర్పాటు చేసిన కలెక్టర్

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జిల్లాలో ఈ నెల 23 నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ జరుగనుందని, దీనికి పక్కా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి సంబంధించి ఆర్మీ, జిల్లా అధికారులతో సమన్వయ సమావేశాన్ని మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్కయ్యపాలెం వద్దగల పోర్ట్ ట్రస్ట్ డైమండ్ జూబ్లీ స్టేడియంలో ఈ ర్యాలీ జరగనుందని తెలిపారు. అందులో రాష్ట్రంలోని 13 జిల్లాలకు చెందిన 8 వేల మంది యువత పాల్గొననున్నారని, ర్యాలీ సాఫీగా జరిగేందుకు జిల్లా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమం ఏర్పాట్లు పర్యవేక్షణ, సమన్వయం కోసం సెట్విస్ సిఇఒ డి.కీర్తి, డిఎస్‌డిఒ జూన్ గ్యాలియేట్‌లను నోడల్ అధికారులుగా నియమించినట్లు చెప్పారు. ర్యాలీ జరిగే సమయంలో స్టేడియం వద్ద తాగునీరు, పారిశుధ్యం, లైటింగ్, మొబైల్ టాయిలెట్స్, డస్ట్ బిన్స్ వంటివి ఏర్పాటు చేయాలన్నారు. ఆర్మీ అధికారులు జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకునేందుకు ఒక సీనియర్ అధికారిని నియమించాలని ఆదేశించారు. అలాగే అభ్యర్థులు వేచి ఉండేందుకు మూడు హాళ్ళు, రిజిస్ట్రేషన్, వైద్య పరీక్షలు నిర్వహించుకునేందుకు వీలుగా ఆరు హాళ్ల, అవసరమైన ఫర్నీచర్, పెడస్టల్ ఫ్యాన్స్, జీసెబీ, సీసీ టివిలను జివిఎంసి కమిషనర్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అభ్యర్థుల రెసిడెన్సీ, నేటివిటీ సర్టిఫికెట్లను పరిశీలించేందుకు ఉప తహశీల్దార్లు, సీనియర్ అసిస్టెంట్లు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లను నియమించాలని విశాఖ, భీమిలి ఆర్‌డిఒలను ఆదేశించారు. వేదిక వద్ద బారికేడింగ్, ట్రాక్, ఎంక్లోజర్స్, ర్యాలీకి అవసరమైన స్టాండులను ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి ఎస్‌ఇని కలెక్టర్ ఆదేశించారు. వైద్య బృందాలను, రెండు అంబులెన్సులను, అవసరమైన వైద్యులు, సిబ్బంది, మందులతో పాటు దగ్గరలో ఆసుపత్రి ఉండేలా ఏర్పాట్లు చేయాలని డిఎంహెచ్‌ఒకు తెలిపారు. ర్యాలీకి సంబంధించి విస్తృత ప్రచారం చేపట్టాలని, పిఎ సిస్టమ్ వద్ద సిబ్బందిని ఉంచాలని సమాచార శాఖ డీడీని కలెక్టర్ ఆదేశించారు. అనౌన్స్‌మెంట్ వద్ద హిందీ, ఇంగ్లీష్, తెలుగు బాషా పరిజ్ఞానం కలిగిన నలుగురు ఉపాధ్యాయులను నియమించాలని డిఇఒను కోరారు. ఆర్మీ అధికారుల సమన్వయంతో రన్నింగ్ ట్రాక్ మార్కింగ్ కోసం అవసరమైన కోచ్‌లను ఏర్పాటు చేయాలని డిఎస్‌డిఒను ఆదేశించారు. వేదిక వద్ద అగ్నిమాపక యంత్రాలను, సిబ్బందిని ఏర్పాటు చేయాలని డిఎఫ్‌ఒకు తెలిపారు. ర్యాలీ సమయంలో ఆర్మీ అధికారులు, బృందాలు తిరిగేందుకు వీలుగా అవసరమైన వాహనాలను ఏర్పాటుచేయాలని డిటిసిని ఆదేశించారు. ఆర్మీ పర్సనల్స్ ఉండేందుకు వీలుగా వసతి ఏర్పాటు చేయాలని డివైఒను, వేదిక వద్ద ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, రెండు జనరేటర్లను సిద్ధం చేసుకోవాలని ఇపిడిసిఎల్ ఎస్‌ఇని ఆదేశించారు. అర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ ఏర్పాట్ల కోసం అవసరమైన నిధులను దాతలు, ఎన్‌జిఒలు, పారిశ్రామికవేత్తల నుంచి సిఎస్ఆర్ పేరిట సేకరించాలని తెలిపారు. సమావేశంలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ అధికారి మేజర్ శశాంక్, జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్, డిసిపి వి.అజిత పాల్గొన్నారు.

తోపుడు బండ్లను తొలగించడం అన్యాయం

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : హైకోర్టును తప్పుదోవ పట్టిస్తూ కళాభారతి రోడ్డులోని తోపుడు బండ్లను, బడ్డీలను 22వ వార్డు జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ తొలగించడం అన్యాయమని న్యాయవాది పలకా శ్రీరామ్మూర్తి అన్నారు. మంగళవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో కళాభారతి తోపుడు బండ్ల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 30, 40 ఏళ్లుగా చిరు వ్యాపారస్తులు జీవనం సాగిస్తున్నారని, ప్రభుత్వానికి ఆశీలు కూడా కడుతున్నారని తెలిపారు. అలాగే వారంతా లైసెన్స్ కలిగి ఉన్నారని చెప్పారు. వారంతా రోడ్డు మార్జిన్ ఆక్రమించారని, రోడ్డు ఆక్రమించి చిన్నచిన్న పక్కా నిర్మాణాలు చేశారని మూర్తి యాదవ్ హైకోర్టును తప్పుదోవ పట్టిస్తూ ఆర్డర్ తెచ్చారని, అయితే ఆ రోడ్డులో ఎటువంటి మార్జిన్ లేదని అన్నారు. లేని మార్జిన్‌కు రూ.188 కోట్లు ఖర్చు చేసినట్లు జివిఎంసి పేర్కొందని, ఆ డబ్బులు ఏమయ్యాయని కోర్టులో పిటిషన్ వేస్తున్నట్లు వెల్లడించారు. అటువంటప్పుడు చిరు వ్యాపారస్తుల మీద మూర్తి యాదవ్ హైకోర్టులో ఏ విధంగా పిటిషన్ వేశారని ప్రశ్నించారు. నోటీసులు సడెన్‌గా చూపించి దుకాణాలు తొలగించాలంటే వారంతా ఎక్కడికి వెళ్లి పోతారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ అధికారులు, పాలకులు ఈ అన్యాయాన్ని ఎందుకు పట్టించుకోవట్లేదని అసహనం వ్యక్తం చేశారు. కార్పొరేటర్ మూర్తి యాదవ్ నుంచి తమను కాపాడాలని ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబును తామంతా వేడుకుంటే ఆయన కూడా పట్టించుకోలేదని విమర్శించారు. కార్యక్రమంలో తోపుడు బండ్ల సంఘం అధ్యక్షులు బన్నీ ఈశ్వరరావు, సంఘం కార్యదర్శి అనూష, వెంకటేశ్వరరావు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్‌ను కొనసాగించాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్‌ను కొనసాగించాలని, ఎంబిసి కార్పొరేషన్‌లో నాయీ బ్రాహ్మణులను కలపవద్దని ఎపి రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముసిడిపల్లి రమణ రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసి-ఎ కులాల గ్రూపులో ఉన్నటువంటి నాయీ బ్రాహ్మణ, రజక కులాలు రాష్ట్రంలో లక్షలాది జనాభా కలిగి ఉన్నారని, ఆ కులాలను ఎంబిసి కార్పొరేషన్‌లో కలుపుతారన్న సమాచారం వచ్చిందని, ప్రభుత్వం ఆ నిర్ణయం తీసుకోవడం అత్యంత బాధాకరమని, వెంటనే కూటమి ప్రభుత్వం దీన్ని ఉపసంహరణ చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కిన్నెర శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు బల్లంకి జగన్, తాడితూరి అప్పారావు, మల్లువలస రాధయ్య, బల్లంకి వెంకటరావు, రాజాన రాముడు పాల్గొన్నారు.

విద్యార్థులు వినూత్న నిరసన

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని వినూత్న రీతిలో కూరగాయలతో విద్యార్థులు ఎఐఎస్‌ఎఫ్ విశాఖ జిల్లా సమితి ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి ఉల్లం నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వసతి, పౌష్టిక ఆహారం కల్పించడంలో పూర్తిగా విఫలం చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచి పెండింగ్‌లో ఉన్న కాస్మోటిక్స్ మెస్‌చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే శాశ్వత భవనాలు కేటాయించాలన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎన్.శ్రీను, జిల్లా సమితి సభ్యులు శేఖర్, గ్రేస్ ప్రకాష్ పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
E.P.No. 221/2021 in DR No. 91/2016

Between:
M/s. Ushabala Chits Private Limited having its Registered Office at GNT Road, Eluru and Branch at Visakhapatnam. Situated at Dwarakanagar, Visakhapatnam. Represented Asst. Manager Foreman (Legal) Dhavaleswarapu Venkata Siva Prasad, S/o. Subba Rao (Late) ... Decree Holder
And:
Smt. Gedala Sharada and others ...Judgment Debtors

NOTICE

Third Judgment Debtor:
Sri Kuna Adinarayana Murthy
S/o. Gopala Krishna,
Hindu, D.No. 39-20-55/14,
Satya Sai Apartments, Sankar Nagar,
Madhavadhara, Visakhapatnam.

Take notice that the above name Decree Holder has instituted the above E.P. against you and others for recovery of Rs. 1,97,804/- (Rupees One Lakh, Ninety Seven Thousand, Eight Hundred and Four Only) with subsequent interest under order 21 rule 22 of Civil Procedure Code seeking an order of show cause notice to you. You are hereby summoned to appear in the above court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the above EP on **27-08-2024 at 10-30 A.M**. In default of your appearance on that day the EP will be heard and determined in your absence basing on the material available in the court.

USV PRASAD, L.HARI KRISHNA
P.SUKUMAR RAO Advocates
Donaparthi Bazaar Road,
Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
O.S. 1979/2022

Between:
State Bank of India, SME Centre Visakhapatnam, Rep. by its Manager ...Plaintiff
And:
M/s. Make Up Boutique and another ...Defendants

SUMMONS

To,
D-1:M/s. Make Up Boutique,
Rep. by its Proprietrix
Doppa Buaelah Anusha,
D.No.10-151, Plot No.217,
Co-Operative Bank Road,
Visalakshinagar,
Visakhapatnam-530014.
D-2:Doppa Buaelah Anusha,
W/o.Satya Santosh Jayaram Prasanth,
Hindu, aged 29 years,
Proprietrix of M/s. Make Up Boutique,
R/at Plot No.51, R.K. Nagar,
Opp. Sankethika Engineering College,
P.M. Palem, Visakhapatnam-41.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **21-08-2024** for your appearance on that day at **10:30 A.M.**, you should appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence, exparte.

(By Order of the Hon'ble Court)
K. VEDAVATHI, Advocate
Balaji Nagar, Siripuram,
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT: GAJUWAKA
O.S.164/2023

Between:
UNION BANK OF INDIA,
(e-Corporation Bank)
Gajuwaka Branch, Visakhapatnam,
Rep. by its Branch Manager ...Plaintiff
And:
Sri Basava Sasi Kumar ...Defendant

SUMMONS

To, **The Defendant:**
Sri Basava Sasi Kumar,
S/o. Basava Venkata Rao,
Hindu, aged 56 years,
R/at D.No.24-5-8,Plot No.496,
VUDA Colony, Vinayaka Nagar,
Pragathi Park, Pedagantyada,
Gajuwaka, Visakhapatnam-44.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **03-09-2024** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **03-09-2024** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the matter will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
K. NAGESWARA RAO,
Advocate, Visakhapatnam,
Cell: 98480 98936.

గంభీరం రిజర్వాయర్‌లో విద్యార్థి మృతి

▸▸వరుస ప్రమాదాలతో స్థానికుల భయాందోళన

▸▸కానరాని నివారణ చర్యలు

విద్యార్థి మృతదేహాన్ని బయటకు తీస్తున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం మండలం గంభీరం రిజర్వాయర్‌లో మునిగి గాయత్రి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి మంగళవారం మృతి చెందాడు. కారుషెడ్‌లో నివాసముంటున్న నీరుకొండ అభిషేక్, హిమబా దంపతుల కుమారుడు హితేష్ కొమ్మాది గాయత్రి ఇంజినీరింగ్ కళాశాలలో రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఇఇఇ చదువుతున్న హితేష్‌తో పాటు పెందుర్తికి చెందిన మీనాఉషానాగచైతన్య, కొత్త గాజువాకకు చెందిన వియ్యపు అశోక్ వర్మ, అక్కిరెడ్డిపాలేనికి చెందిన సేనాపతి దినేష్, ఉక్కు నగరానికి చెందిన వాడపల్లి ధనశేఖర్, విజయనగరం హనుమాన్ రెసిడెన్సికి చెందిన పైల కృష్ణ గంభీరం రిజర్వాయర్ వద్ద సరదాగా గడపడానికి రెండు స్కూటీలపై మంగళవారం మధ్యాహ్నం చేరుకున్నారు. హితేష్ రిజర్వాయర్‌లో దిగి ఈత కొట్టడానికి ప్రయత్నం చేయగా మడుగులో మునిగిపోయాడు. దీన్ని చూసిన గట్టిగా కేకలు వేశారు. పోలీసులకు సమాచారం అందజేయడంతో ఎస్ఐ గంట్యాడ సంతోషం, సిబ్బంది, తాళ్లవలస అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని మడుగులో నుంచి హితేష్‌ను బయటకు తీశారు. కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందించారు. హితేష్ తండ్రి ఎలక్ట్రికల్ పనులు నిమిత్తం పూణేలో వెళ్లారు. విజయం పాఠశాలలో ప్రైమరీ టీచర్‌గా పనిచేస్తున్న తల్లి హిమబా ఘటనా స్థలానికి చేరుకొని కుమారుని పట్టుకుని బోరున విలపించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భీమిలి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

విజయవాడ సీతానగర్‌కు చెందిన నీరుకొండ అభిషేక్, హిమాబా దంపతులు విశాఖపట్నం వచ్చి కారుషెడ్ ప్రాంతంలో స్థిరపడ్డారు. వీరికి బాబు, పాప ఉన్నారు.

వరస ప్రమాదాలతో ఆందోళన

గంభీరం రిజర్వాయర్‌లో ఈ నెల 4వ తేదీన గీతం విద్యార్థి మృతి చెందడాన్ని మరవక ముందే గాయత్రీ కళాశాల విద్యార్థి మృతి చెందడంపై గ్రామస్తులు కలవరపడుతున్నారు. గంభీరం పోలకొండ, పల్లిమెట్ట నడుమ ఏర్పాటుచేసిన గంభీరం రిజర్వాయర్ మల్ల అప్పారావు కొట్టు మడుగు చాలా ప్రమాదంగా తయారైంది. ఈ మడుగులో వందలాదిమంది విద్యార్థులు మృతి చెందారు. సరదాగా ఈతకెల్లిన విద్యార్థులు ఊబిలో చిక్కుకుపోయి బయటికి రాలేక మృతిచెందుతున్నారు.

కానరాని నివారణ చర్యలు

వందలాదిమంది చనిపోయిన ఈ ప్రాంతంలో హెచ్చరిక బోర్డులుగాని, నివారణ చర్యలు గాని అధికారులు చేపట్టడంలేదని స్థానికులు వాపోతున్నారు. నిత్యమూ ఈ ప్రాంతానికి వచ్చే విద్యార్థులు, మద్యం మత్తులో కొందరు రిజర్వాయర్‌లో దిగి చనిపోతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రాంతంలో సెక్యూరిటీ గార్డులను ఏర్పాటుచేసి, నిత్యం పర్యవేక్షించేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

నేరాలు ఘోరాలు

యువతి అదృశ్యం

ప్రజాశక్తి-పెందుర్తి : యువతి అదృశ్యమైనట్లు పెందుర్తి పోలీసు స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం... జివిఎంసి 94వ వార్డు పరిధి వేపగుంటలో సింహాచలం కుటుంబంతో నివసిస్తున్నాడు. ఇతనికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. చిన్న కుమార్తె గంగ (22) డిగ్రీ పూర్తి చేసింది. గత నెల 30వ తేదీన ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. బంధువుల ఇళ్లు, సమీప ప్రాంతాల్లో కుటుంబీకులు వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో తండ్రి సింహాచలం పెందుర్తి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తరచూ ఫోన్లో మాట్లాడుతుండేదని పేర్కొన్నారు. పెందుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రధానోపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఇఓ పి.రమణ

పాఠశాల కమిటీ ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

ప్రజాశక్తి -పద్మనాభం : పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు సజావుగా నిర్వహించాలని మండల విద్యాశాఖ అధికారి పొన్నగంటి రమణ సూచించారు. పద్మనాభం మండల కాంప్లెక్స్‌లోని ఎంఇఓ కార్యాలయంలో మంగళవారం పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఇఓ మాట్లాడుతూ, ఈ నెల 8వ తేదీన ప్రభుత్వ పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు 7 గంటల నుంచి ఒంటిగంట వరకు నిర్వహించాలని చెప్పారు. ఎన్నిక పూర్తయిన తర్వాత మొదటి సమావేశాన్ని కమిటీ సభ్యులతో కొనసాగించాలన్నారు. మండలంలోని 48 ప్రాథమిక పాఠశాలలు, 2 ప్రాథమికోన్నత పాఠశాలలు, 9 జిల్లా పరిషత్ హైస్కూళ్లు, 1 కస్తూరిబా గాంధీ పాఠశాల ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు 50 శాతం కోరం దాటితేనే ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. రాజకీయ పార్టీ నాయకుల జోక్యం లేకుండా ఎన్నికలు జరగాలన్నారు.

డిఇఓ చంద్రకళకు వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

జిఓ 117ను రద్దు చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - ఆరిలోవ : జిఓ 117ను రద్దుచేసి విద్యారంగాన్ని పరిరక్షించాలని, విద్యారంగంలోని సమస్యలను సత్వరమే పరిష్కరించాలని యుటిఎఫ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం విశాఖ జిల్లా యుటిఎఫ్ ఆధ్వర్యాన డిఇఓ ఎల్.చంద్రకళకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో యుటిఎఫ్ విశాఖ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు, టిఆర్.అంబేద్కర్, కోశాధికారి కె.రాంబాబు, కార్యదర్శులు ఉప్పాడ రాము, రియాజ్ ఆహ్మద్ తదితరులు ఉన్నారు.

సురక్షిత తాగు నీరే జల్ జీవన్ మిషన్ లక్ష్యం

ప్రజాశక్తి -తగరపువలస : సురక్షిత తాగునీరు అందించడమే జల్ జీవన్ మిషన్ లక్ష్యమని జల్ జీవన్ మిషన్ జిల్లా కో-ఆర్డినేటర్ ఆనంద్ పేర్కొన్నారు. భీమిలి మండలం, తాళ్లవలసలో జిల్లా నీరు, పారిశుధ్య మిషన్, గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య విభాగం సంయుక్తాధ్వర్యాన మంగళవారం డయేరియా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు, ఆరోగ్య కార్యకర్తలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముందుగా పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ, జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ, పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలకు సురక్షితమైన తాగు నీరు అందిస్తున్నట్లు తెలిపారు. ఏడు దశల్లో చేతులు శుభ్ర పరుచుకునే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేశారు.

తైక్వాండోలో క్రీడాకారుల ప్రతిభ

ప్రజాశక్తి -మధురవాడ : అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఈ నెల 2, 3, 4 తేదీల్లో జరిగిన సబ్ జూనియర్, క్యాడెట్ రాష్ట్ర స్థాయి పోటీల్లో విశాఖపట్నం జిల్లా తైక్వాండో జట్టు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ద్వితీయస్థానం కైవసం చేసుకుందని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.అచ్చుతరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం అచ్చింనాయుడు తెలిపారు.

సబ్ జూనియర్ విభాగంలో హర్షవర్ధన్, సుధీర్, గాయత్రి, శుభం మహారాణా, ఆకాన్ష మాలిక్ బంగారు పతకాలు, క్యాడెట్ విభాగంలో జస్వంత్ సాయిసూర్య, ధనలక్ష్మి, బాషిత, నిత్య, జ్ఞాన సిరి బంగారు పతకాలు, శ్రీకర రోహిత్ కుమార్, గుణ కీర్తి రజత పతకాలు, దీపక్ కాంస్య పతకం గెలుచుకున్నారని కోచ్ సుకుమార్ సంపత్, టీమ్ మేనేజర్ పిల్లా సురేష్ తెలిపారు. క్రీడాకారులను శ్రీ కనకదుర్గా సప్లయర్స్, క్యాటరింగ్ యజమాని కొర్రాయి సురేష్, యూత్ తైక్వాండో క్లబ్ కోచ్ మాకాన సురేష్ సత్కరించి మరెన్నో విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

విద్యార్థులకు బెస్ట్ డివిజన్ అవార్డు

ప్రజాశక్తి -తగరపువలస : అవంతి ఇంజిరింగ్ కళాశాల విద్యార్థులకు 'స్పిరిట్ ఆఫ్ స్ట్రీట్ కాజ్' విశాఖ ఎన్‌జిఓ సంస్థ ఆధ్వర్యాన విజన్- 2030లో భాగంగా బెస్ట్ డివిజన్ అవార్డును ప్రదానం చేశారు. స్థానిక అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం అవార్డు ప్రదానోత్సవం సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ, విద్యార్థులు తయారు చేసిన వివిధ ప్రాజెక్ట్‌లు, పలు అంశాలపై అవగాహన సదస్సులు, పేద పిల్లలకు విద్యను బోధించి, వారికి చేయూత నిచ్చి, అవసరమైన వస్తు సామగ్రిని సమకూర్చడం లాంటి సేవా కార్యక్రమాలు చేసినందుకు అవార్డును ప్రదానం చేసినట్లు వివరించారు. విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.మురళీకృష్ణ, డైరెక్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

అంతరిక్ష పరిజ్ఞానంలో భారత్ గణనీయ వృద్ధి

గీతంలో ఐఐఎస్ఎస్ఇ ఛాన్సలర్ డాక్టర్ సురేష్

సదస్సులో పాల్గొన్న అతిథులు

ప్రజాశక్తి -మధురవాడ : గడిచిన ఆరు దశాబ్దాలలో భారతదేశ అంతరిక్ష పరిజ్ఞానం గణనీయంగా వృద్ధి చెందిందని, ఖర్చు చేసిన ప్రతి పైసాకు మూడింతలుగా ప్రయోజనం లభించిందని ప్రఖ్యాత అంతరిక్ష శాస్త్రవేత్త, పద్మభూషణ్, పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఐఐఎస్ఎస్ఇ) ఛాన్సలర్ డాక్టర్ బిఎన్.సురేష్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం, కండిషన్ మానిటరింగ్ సొసైటీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా మంగళవారం "సామాన్యుడి ప్రయోజనాల కోసం అంతరిక్ష పరిజ్ఞానం" అనే అంశంపై కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒకప్పుడు అంతరిక్ష ప్రయోగాలకు ఇంతర దేశాలపై ఆధారపడిన భారతదేశం నేడు 34 దేశాలకు చెందిన 432 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రయోగించే స్థాయికి చేరుకుందన్నారు. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో అత్యధికంగా 56 ఆపరేషనల్ శాటిలైట్స్ భారత అంతరిక్ష ప్రయోగశాల నుంచి ప్రయోగించడం విశేషమన్నారు. మరికొద్ది నెలలలో జరగనున్న గగనయాన్ ప్రయోగం సహితం విజయవంతమవుతున్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. అంతరిక్ష ప్రయోగాల ద్వారా వ్యవసాయరంగం, మత్స్యసంపద సమాచారం, అడవులవృద్ధి, రవాణా రంగం, గ్రామీణ, పట్టణ ప్రణాళిక, టెలీమెడిసిన్ తదితర రంగాలలో లక్షల కోట్ల రూపాయల ప్రయోజనం లభిస్తోందన్నారు. ఉపగ్రహ ప్రయోగాల ద్వారా బ్యాంకింగ్, షేర్ మార్కెట్ వంటి ఆర్థిక సంస్థలు సమర్థంగా పనిచేయగలుగుతున్నాయని తెలిపారు. ఉపగ్రహాలు అందించే వాతావరణ సమాచారం వల్ల తుపానులు, వరదల ముప్పును ముందే పసిగట్టి ప్రజలను అప్రమత్తం చేయగలుగుతున్నామని చెప్పారు.

భారత ప్రభుత్వ రక్షణ పరిశోధనా సంస్థ (డిఆర్‌డిఓ) మాజీ డైరక్టర్ జనరల్, కిమ్స్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ వి.భుజంగరావు మాట్లాడుతూ ఇండస్ట్రీ-5తరంలో డిజిటల్ టెక్నాలజీలకు ప్రాధాన్యత పెరుగుతోందని, ముఖ్యంగా కృత్రిమ మేధ వంటివి ప్రాధాన్యత సంతరించుకుంటున్నాయని తెలిపారు. కండిషన్ మానిటరింగ్ పరిజ్ఞానంతో రానున్న సంవత్సరాలలో సరికొత్త వాణిజ్య ప్రయోజనాలు, నమూనాలు సామాన్యులకు అందుబాటులోకి వస్తాయన్నారు. అంతరిక్షరంగంలో కండిషన్ మానిటరింగ్ అవసరాన్ని ఆయన వివరించారు. గీతం ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమరావు మాట్లాడుతూ భారత అంతరిక్ష పరిజ్ఞానం స్వయం సమృద్ధి సాధించడమే కాక అంతర్జాతీయ సంబంధాలను బలోపేతం చేస్తోందన్నారు. కార్యక్రమంలో సిఎమ్ఎస్ఐ అధ్యక్షుడు డాక్టర్ పివిఎస్ గణేష్ కుమార్, గీతం మెకానికల్ విభాగాధిపతి ప్రొఫెసర్ వి.శ్రీనివాస్, ఎన్ఎస్‌టిఎల్ డైరక్టర్ అబ్రహం వర్గీస్, కార్యక్రమ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎస్ఆర్ఎస్ సత్యనారాయణ, డాక్టర్ కెవిఎస్.శేషేంద్రకుమార్, ఎ.రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి విశాఖలో వైసిపికి నాయకులు లేరా?

తెలుగు శక్తి అధ్యక్షులు బివి.రామ్

ప్రజాశక్తి -భీమునిపట్నం : ఉమ్మడి విశాఖ జిల్లాలో వైసిపికి నాయకులు లేరనా పక్క జిల్లాకు చెందిన బొత్స సత్యనారాయణ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉపఎన్నికకు అభ్యర్థిగా నిలబెట్టారని తెలుగు శక్తి అధ్యక్షులు బివి.రామ్ ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో వైసిపి నేత బొత్స సత్యనారాయణ ఓటమి తథ్యమని పేర్కొన్నారు. ఈ ఎన్నికలో ఓటర్లుగా ఉన్న జడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు మన:సాక్షి మేరకు ఓటు వేస్తారని, దీని వల్ల బొత్స ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. ఇప్పటికే జివిఎంసి పాలక వర్గంలో ఉన్న పలువురు వైసిపి కార్పొరేటర్లు ఆ పార్టీని వీడి టిడిపి, జనసేనలోకి చేరుతున్నట్లు తెలిపారు. ఇదే బాటలో పలువురు ఆ పార్టీ జెడ్‌పిటిసిలు, ఎంపిటిసిలు ఉన్నారన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు గండిబోయిన పోలిరాజు, కె.సూరిబాబు పాల్గొన్నారు

పార్కులో విరిగిన బల్లలు

పార్కులో కానరాని సదుపాయాలు

ప్రజాశక్తి-సీతమ్మధార: జివిఎంసి 26వ వార్డు పరిధి చాకలిపేట పక్కన పార్కు స్థలంలో ప్రారంభించిన నాలుగు నెలల్లోనే నిర్మించిన బల్లలు విరిగిపోయాయి. దీంతో పిల్లలు, వృద్ధులు, వికలాంగులు సాయంత్రం పూట సేద తీరడానికి వీలు లేకుండా పోయింది. జివిఎంసి నిధులు రూ.16.3 లక్షలతో నిర్మించిన పార్కులో కనీస సదుపాయాలు లేకపోవడంతో స్థానికులు అటువైపు వెళ్లడంలేదు. దీంతో రాత్రి సమయంలో మద్యం తాగి మందు బాబులు విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై ఎదురుదాడి చేయడంతో తమకేందుకులేని స్థానికులు మిన్నకుంటున్నారు. జివిఎంసి అధికారులు స్పందించి విరిగిపోయిన బల్లలను నిర్మించి, పిల్లలు ఆడుకోవడానికి వీలుగా పరికరాలు ఏర్పాటుచేయాలని, రాత్రి సమయాల్లో పోలీసుల గస్తీ పెట్టి మందుబాబులు, ఆకతాయిల ఆటలు కట్టించాలని స్థానికులు కోరుతున్నారు.

సచివాలయంలో వినతిపత్రం అందిస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

ఎఎస్ఆర్ నగర్‌లో కుళాయిలు ఏర్పాటుచేయాలి

ప్రజాశక్తి-సీతమ్మధార : జివిఎంసి 45వ వార్డు పరిధి ఎఎస్ఆర్ నగర్ స్కీమ్ ఇళ్లకు కుళాయి సదుపాయం లేదని, తాగునీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మున్సిపల్ కుళాయిలు ఏర్పాటుచేయాలని డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్‌చేశారు. ఈ మేరకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సచివాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాజు మాట్లాడుతూ, కాలనీలో ఆసనాల లక్ష్మి ఇంటికి కరెంట్ బిల్లు 8వేలు రావడం దారుణమన్నారు. దీన్ని సరిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు ప్రసాద్, శంకర్, రమణ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు ఆహారం అందిస్తున్న ప్రసాదరావు తదితరులు

అంధులకు, నిరాశ్రయులకు ఆహారం

ప్రజాశక్తి- వేపగుంట : లక్ష్మీపురంలో ఉన్న అంధుల అనాథాశ్రమానికి, రోడ్డు పక్కన ఉన్న నిరాశ్రయులకు భారత మానవ హక్కుల సంరక్షణ హెల్ప్ ఆధ్వర్యాన భోజనం, పండ్లు అందించారు. ఈ సందర్భంగా ఐహెచ్ఆర్‌సి నేషనల్ ఛైర్మన్ రాజాన ప్రసాదరావు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ఇలాంటి సహాయం చేయాలని కోరారు. మారుమూల ప్రాంతాలలో కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా మానవ హక్కుల గురించి తెలియజేస్తూ మానవ హక్కులను కాపాడుతామని అనేక ప్రాంతాల్లో అవగాహన సదస్సులు నిర్వహించామని తెలిపారు. విద్య, ఆరోగ్యం, మత్తు పదార్థాలపై స్కూళ్లు, కాలేజీల్లో అవగాహన కార్యక్రమాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నేషనల్ జనరల్ సెక్రటరీ, పిఐఎస్ నేచురల్ వైస్ ప్రెసిడెంట్ రవివర్మరాజు, కన్వీనర్ పి.మురళి, అడ్వైజర్ రవికుమార్, వై.మధు, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కేరళ వరద బాధితులకు సిపిఎం విరాళాల సేకరణ

పెదగంట్యాడలో విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-యంత్రాంగం

కేరళ రాష్ట్రం వయనాడ్ వరద బాధితుల సహాయార్థం సిపిఎం ఆధ్వర్యాన విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో పలుచోట్ల మంగళవారం విరాళాలు సేకరించారు.

గాజువాక : కేరళ వరద బాధితులకు పెదగంట్యాడలో సిపిఎం ఆధ్వర్యాన విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం స్టీల్ జోన్ కార్యదర్శి శ్రీనివాసరాజు, నాయకులు రామస్వామి, నమ్మి రమణ, కొవిరి అప్పలరాజు, బి.గుర్రప్ప, జి.శ్రీనివాస్, సిహెచ్ రాముడు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : కేరళ వరద బాధితులను ఆదుకునేందుకు మంగళవారం జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జివిఎంసి ప్రధాన కార్యాలయం అధికారులు, ఉద్యోగులు, వివిధ రంగాల కార్మికుల నుంచి విరాళాలను సేకరించారు. సంఘం గౌరవ అధ్యక్షులు పి.వెంకటరెడ్డి, జోన్ - 4, 6, కార్యదర్శులు గొలగాని అప్పారావు, ఒమ్మి అప్పారావు, ఎం.ఈశ్వరరావు, నక్క నాగరాజు, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

రాంబిల్లి : మండల కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యాన మంగళవారం విరాళాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ జి దేవుడు నాయుడు, నాయకులు చందక రామకృష్ణ, ఎం నారాయణరావు, కె.నూక రత్నం, సిహెచ్ పవన్ కుమార్, యూ బంగార్రాజు, అప్పలరాజు, వెంకునాయుడు తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి డెస్క్ : యలమంచిలి పట్టణంలో కేరళ వరద బాధితులకు ఆర్థిక సహాయం కోసం సిపిఎం కార్యకర్తలు మంగళవారం విరాళాలు సేకరించారు. వ్యాపారస్తులు, ప్రజల నుంచి సేకరించిన విరాళాలు పది వేల రూపాయలు వచ్చినట్లు సిపిఎం మండల కన్వీనర్ కర్రి అప్పారావు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆర్. రాము, సోమునాయుడు, శివాజీ, బాలాజీ, జగన్ తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలిలో విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

రాంబిల్లిలో విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

స్టీల్‌ప్లాంట్‌పై కేంద్రం స్పందించాలి

ప్రజాశక్తి-ఉక్కునగరం : స్టీల్‌ప్లాంట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్ మంత్రి రాజశేఖర్ డిమాండ్‌చేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు మంగళవారం నాటికి 1272వ రోజుకు చేరుకున్నాయి. స్టీల్‌ప్లాంట్ ఐఎన్‌టియుసి నాయకులు, ఎంఎంఎస్ఎం, ఆర్ అండ్ ఆర్ఎస్, డబ్ల్యూఆర్ఎం-2, ఎస్‌బిఎం విభాగాల ఉద్యోగులు, నాయకులు కూర్చున్నారు. ఈ సందర్భంగా మంత్రి రాజశేఖర్ మాట్లాడుతూ, కేంద్ర ఉక్కు శాఖ మంత్రి విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు వచ్చి సానుకూలంగా స్పందిచారని, ప్లాంట్ ప్రయివేటీకరణ జరగదని కేంద్రం ఎప్పుడు చెబుతుందా అనే ప్రకటన కోసం ఎదురు చూస్తున్నామని తెలిపారు. స్టీల్‌ప్లాంట్ విషయమై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్టీల్‌ప్లాంట్ విషయంలో చొరవ తీసుకొని పూర్తి స్థాయి ఉత్పత్తికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి.నాగభూషణం, నీరుకొండ రామచంద్రరావు, బివిఎన్.రాజు, జివి.సుబ్బయ్య, కొవిరి అవతారం, సుబ్బారావు, కె.రవి, దుర్గాప్రసాద్, ఎంఎస్ఆర్.ప్రసాద్, ఎం.దేముడు, జి.రాము, ప్రభాకర్‌రెడ్డి, బి.వేణువర్మ, గోపాల్, గంగవరం గోపి, రాజు, పి.పోతారెడ్డి, కొమ్ము ప్రసాద్, బి.గోపాల్, రమణ, నరేంద్రకుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.

మండల అధికారులకు విజిలెన్స్ కమిటీ సత్కారం

ప్రజాశక్తి -పద్మనాభం: పద్మనాభం మండల ప్రాంగణంలో ఉన్న తహశీల్దార్ ఆనంద్ కుమార్‌ను, పద్మనాభం సిఐ శ్రీధర్‌ను మంగళవారం వారి కార్యాలయాల్లో విశాఖ జిల్లా డివిజన్ ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బి.జోసెఫ్, జలగడుగులు శ్రీనివాస్, దుమ్మెద అప్పలసూరి, ఎయు విశ్రాంత ప్రొఫెసర్ డి. సుబ్బారాయుడు కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, పేదలకు న్యాయం చేస్తానని చెప్పారు.

మోడీ టయోటా స్పర్ష్ కౌంటర్ ప్రారంభం

ప్రజాశక్తి -గాజువాక : గాజువాలో డిఎస్‌పి టయోటా షోరూం టి స్పర్ష్ కౌంటర్‌ను మంగళవారం మోడీ టయోటా జనరల్ మేనేజర్ మహారాజు ముఖర్జీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సరికొత్త సదుపాయాలతో వినియోగదారులకు ప్రపంచ స్థాయి సేవలందించాలన్నదే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. టయోటా యజమానులకు అత్యంత సౌలభ్యం కోసమే గాజువాకలో కౌంటర్‌ను ప్రారంభించామన్నారు. తమ వినియోగదారులకు ఎప్పుడు, ఏ సేవ కావాలన్నా సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని గాజువాక పారిశ్రామిక ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. గాజువాకలో కౌంటర్ ప్రారంభించడం పట్ల షోరూమ్ సిబ్బందిని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ నిహార్ మోడీ, వైస్ ప్రెసిడెంట్ ఆచారి అభినందించారు. మరిన్ని సౌకర్యాలతో అనకాపల్లి, ఎలమంచిలి తదితర ప్రాంతాల్లో ఈ కౌంటర్లు ప్రారంభిస్తున్నామని జనరల్ మేనేజర్ విశ్వేశ్వరరావు వెల్లడించారు. కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ నిఖిల్, టయోటా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పార్థ మోడీ, పృథ్విరాజ్ పాల్గొన్నారు.

మోడీ టయోటా షోరూమ్‌ను ప్రారంభిస్తున్న మహారాజ్ ముఖర్జీ తదితరులు

జెడ్‌పిహెచ్ఎస్‌లో శాంతి ప్రతిజ్ఞ

ప్రజాశక్తి-ఉక్కునగరం : జపాన్ దేశం హిరోషిమాపై అణుబాంబు వేసి ప్రపంచ శాంతికి విఘాతం కలిగించిన రోజైన ఆగస్టు 6వ తేదీని శాంతి స్మృతి దినోత్సవంగా జరిపామని కూర్మన్నపాలెం లయన్స్ క్లబ్ అధ్యక్షులు అమిరెడ్డి మురళీధర్‌రెడ్డి తెలిపారు. కణితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మంగళవారం శాంతి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో 2వ వైస్ జిల్లా గవర్నర్ కెవి.సుబ్బరాజు, కె.ప్రసాద్‌నాయుడు, లక్ష్మారెడ్డి, ఎస్.శ్రీనివాసరావు, కెవి.ప్రసాద్, ఎ.సూర్యనారాయణరావు, జి.బంగార్రాజు, శంకరరావు, గోవిందరాజు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు ఉచితంగా క్షవరం

ప్రజాశక్తి - అరిలోవ : నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆరికె సోషల్ సర్వీస్ ఆధ్వర్యాన పాత డెయిరీ ఫార్మ్ ఇందిరా నగర్ ఆనంద మార్గ చిల్డ్రన్ హోమ్‌లో 45 మంది అనాథ పిల్లలకు మంగళవారం ఉచితంగా క్షవరం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లువలస రాధాకృష్ణ, కూర్మాపు ధనంజయరావు, మేఘవరపు తిరుపతిరావు, కుమార కొండబాబు, మల్లువలస శ్రీను, నాని, కింతాడ అప్పారావు పాల్గొన్నారు.

ముకుందాపురంలో ఆర్‌డిఒ పర్యటన

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని ముకుందపురం గ్రామంలో ఆర్‌డిఒ హుస్సేన్ ఆకస్మికంగా పర్యటించారు. సాగు భూమిని వ్యవసాయేతర పనులకు వినియోగిస్తున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు పరిశీలన చేసినట్లు తహశీల్దారు శ్యాంప్రసాద్ తెలిపారు. భూమి వివరాలను ఆర్‌డిఒకు తహశీల్దార్‌తోపాటు ఆర్ఐ మణికంఠ, సర్వేయర్ రాజేష్ వివరించారు.

మందు బాబులకు జరిమానా

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ 8 మందికి భీమిలి 15వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి డి.సౌజన్య ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధించారని ఆనందపురం ట్రాఫిక్ ఎస్ఐ పాపారావు తెలిపారు.

విఆర్ఎలకు వాచ్‌మ్యాన్ డ్యూటీలు రద్దు చేయాలి

ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి-అనకాపల్లి

విఆర్ఎలకు వాచ్‌మెన్ డ్యూటీలను రద్దు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు మంగళవారం అనకాపల్లి ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూఏ నిబంధనలకు విరుద్ధంగా వీఆర్ఏలకు మండల రెవెన్యూ కార్యాలయాలు వద్ద రాత్రి డ్యూటీలు వేశారని, వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ రెవెన్యూ సహాయకులు గ్రామాల్లో రెవెన్యూకి సంబంధించిన ప్రభుత్వ పనులు నిర్వహిస్తారని, అటువంటిది ప్రభుత్వం వాచ్‌మెన్ డ్యూటీలు వేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం దారుణమన్నారు. గ్రామ రెవెన్యూ సహాయకులు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకుండా కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు. మరోవైపు గత ఐదు సంవత్సరాలుగా వీఆర్ఏలను ప్రమోషన్లు ఇవ్వలేదని అనేకమంది అర్హత ఉండి అటెండర్లుగా, కంప్యూటర్ ఆపరేటర్లుగా, డ్రైవర్లుగా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఖాళీలు వెంటనే భర్తీ చేసి ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం రెవెన్యూ డివిజన్ అధికారి చిన్నికృష్ణకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా కార్యదర్శి ఎన్.గంగాధర్ రావు, అధ్యక్షులు కె.రవికుమార్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ శంకర్రావు, ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, వీఆర్ఏల యూనియన్ కార్యవర్గ సభ్యులు శాంతి, నాగేశ్వరరావు, ఎం.సంతోష్, కుమార్, సింహాచలం, పరదేశి నాయుడు రాజు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న విఆర్ఎలు

వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు

విద్యారంగంలో సమస్యలపై యుటిఎఫ్ వినతి

ప్రజాశక్తి-అచ్యుతాపురం : విద్యారంగంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యుటిఎఫ్ ప్రతినిధులు మంగళవారం మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షురాలు వి శ్రీలక్ష్మి, అచ్యుతాపురం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం నానాజీ, కె సుభాషిని దేవి, జిల్లా ఉపాధ్యక్షులు ఎం సూర్యలక్ష్మి మహిమరావు, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

కంటి ఆపరేషన్లకు బయలుదేరిన రోగులు

ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి-వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది కో ఆపరేటివ్ సొసైటీ వద్ద జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యతో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ శిబిరంలో 120 మంది కంటి రోగులకు నేత్ర పరీక్షలు చేయగా 48 మందిని కంటి ఆపరేషన్ ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. కంటి నరాలు, కంటి పై పొర, కంటి నీటి కాసులు, కంటి రెప్పలు, చిన్నపిల్లల కంటి చికిత్సల కోసం ఏడుగురిని శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రికి రిఫర్ చేశారు. క్యాంపునకు వచ్చిన రోగులకు ఉచిత భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు, వడ్డాది టౌన్ అధ్యక్షుడు దొండ నరేష్, కో ఆపరేటివ్ సొసైటీ సెక్రటరీ శాంతి, శంకర్ ఫౌండేషన్ డాక్టర్ గీతాంజలి, ఆప్తలమిక్ ఆఫీసర్ హరి చందన, క్యాంపు మేనేజర్ అరుణ్ కుమార్, నర్సింగ్ స్టాఫ్ సంధ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి మండలంలో రొంగలివాని పాలెం గ్రామంలో మంగళవారం ప్రకృతి వ్యవసాయం విభాగ అధికారి సిహెచ్. లచ్చన్న ఆధ్వర్యంలో రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఇంకా మెరుగైన పద్ధతులు రైతులకు వివరిస్తూ సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల పంట పొలాలను పరిశీలించి పిఎండిఎస్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టీవో అధికారి హేమ సుందర్, ఎన్ ఎఫ్ ఏ శ్యామల సిబ్బంది పాల్గొన్నారు.

రమణమ్మకు ఆత్మీయ సన్మానం

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : బుచ్చయ్యపేట ఆశా కార్యకర్తగా పనిచేస్తున్న టేకు రమణమ్మ మంగళవారం ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా బుచ్చయ్యపేట పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ వెంకటకృష్ణ, సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రమణమ్మ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

రమణమ్మను సత్కరిస్తున్న ఆశా వర్కర్లు

హాస్టల్ విద్యార్థుల సమస్యలపై ధర్నా

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి-అనకాపల్లి

రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం అనకాపల్లి కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం డిఆర్ఓ శ్రీనివాస్‌కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి. ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టల్లో సర్వే ద్వారా విద్యార్థులు చాలా దయనీయ పరిస్థితుల్లో ఉంటున్నారనేది తమకు అర్థమైందని తెలిపారు. ముఖ్యంగా కొన్ని వసతి గృహాల భవనాలు శిధిలావస్థకు చేరి పెచ్చులు ఊడిపోతూ వర్షానికి కారిపోతూ ఉండడంవల్ల విద్యార్థులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని హాస్టళ్లలో ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అద్దె భవనంలో ఉన్న వసతిగృహాలు విద్యార్థులకు సరిపడా మరుగుదొడ్లు, గదులు లేక తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. వాటికి సొంతభవనాలు నిర్మించి, శిథిలావస్థలో ఉన్న భవనాలను పునర్ నిర్మించాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జెస్ పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు జిల్లా అధ్యక్షుడు బి.బాబ్జి, జగదీష్, సింహాద్రి, సతీష్, రంజిత, రాజేశ్వరి వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా అప్పలరాజు

ప్రజాశక్తి-కె.కోటపాడు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కె.కోటపాడు తాలూకా యూనిట్ అధ్యక్షులుగా ఎస్.అప్పలరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో ఆఫీసు సమావేశం మందిరంలో జరిగిన ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు వ్యవహరించారు. ఆ యూనిట్ కార్యదర్శిగా పి.శంకర్రావు అసోసియేట్ ప్రెసిడెంట్‌గా కె.కోటపాడు సబ్ రిజిస్టర్ బి వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు. అనకాపల్లి ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్ రామునాయుడు, బి.శంకర్రావు, ఎల్బీ సుశీల, రాజేశ్వరరావు, జాయింట్ సెక్రటరీలుగా కె.శ్రీను, జి.సంతోష్ నళిని, కోశాధికారిగా డాక్టర్ డి నిర్మల ఎన్నికయ్యారు. ఎన్నికల సహాయ అధికారిగా ఎస్కే బాబురావు, పరిశీలకులుగా ఎస్వీ రమణ వ్యవహరించారు.

ఎన్నికైన నూతన కార్యవర్గం

ఎస్‌సి వర్గీకరణపై సుప్రీం తీర్పు సరికాదు

ప్రజాశక్తి-చోడవరం : ఎస్‌సి వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సరికాదని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి సియ్యాద్రి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక అంబేద్కర్ భవనంలో మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు సమావేశం మంగళవారం జరిగింది. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తీర్పు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉందన్నారు. ఇది ప్రధాని మోడీ కుట్రలో భాగమేనని పేర్కొన్నారు. ప్రతి మండలంలో సమావేశాలు ఏర్పాటు చేస్తామని, జిల్లా స్థాయిలో అనకాపల్లి 5 వేలు మందితో మాలల యుద్ధభేరి బహిరంగ సభ నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో వేచలపు ప్రకాష్, కొత్తపల్లి శ్రీనివాసరావు, బోనే గణేష్, బూసీ కోటి, మరువాడ ఈశ్వరావు, పావడ సన్యాసిరావు, నడుపూరి తాతాలు, మరియమ్మ యోగిరాజ్, నడుపూరి దేముడు మాస్టర్, పరవాడ అప్పారావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

ప్రజాశక్తి-సబ్బవరం : మండల కేంద్రంలో శివాలయం నిర్మాణానికి సబ్బవరం మండలం గోటివాడ గ్రామానికి చెందిన పోతంశెట్టి శేషు రూ.51,116 విరాళాన్ని మంగళవారం ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో దంగేటి నానిబాబు, దంగేటి ప్రకాశ్, గెడ్డం కృష్ణ, కోరాడ శ్రీసు, కొల్లి కృష్ణ, చింతల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

104 వైద్య సేవలను పరిశీలిస్తున్న రంజిత్

104 వైద్య సేవలు పరిశీలన

ప్రజాశక్తి-చోడవరం : మండలంలోని గౌరీపట్నం గ్రామంలో మంగళవారం నిర్వహించిన 104 సేవలను ఆరోగ్యశ్రీ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ రంజిత్ పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించడంలో డాక్టర్లు, సిబ్బంది కష్టించి పనిచేయాలని కోరారు. సిబ్బంది పనితీరుపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 104 సిబ్బంది వి.కుమారు ఆంజనేయ, కె.అత్యుత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ గెడ్డవాగు ఆక్రమణకు అడ్డుకట్ట

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని ఇరువాడ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్103,106లో గల ప్రభుత్వ గెడ్డవాగును ఓ రియల్టర్ కబ్జా చేయడంతో ఆ గ్రామస్తులు పలుమార్లు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానిక ఆర్ఐ వీరయ్య ఇరువాడ సర్వే నెంబర్ 103, 106 ప్రభుత్వ గెడ్డవాగులో అక్రమంగా నిర్మించిన రహదారికి నిలుపుదల చేశారు. దీంతో రియల్టర్ ఆర్ఐపై వీరంగం సృష్టించడంతో ఆర్ఐ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసి, పోలీసుల సమక్షంలో అక్రమంగా నిర్మించిన రహదారికి కాలువ కొట్టి రాకపోకలను నిలిపివేయాలని హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-మునగపాక : సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని పిహెచ్‌సి వైద్యాధికారి విమలగిరి పేర్కొన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం 104 సేవలు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో దోమకాటు పెరగడం మూలంగా డెంగ్యూ, మలేరియా వంటి జ్వరాలు ప్రబలే ఆస్కారం ఉన్నందున ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌వి లక్ష్మి, ఎంఎల్‌హెచ్‌పి సంతోషి, హెల్త్ అసిస్టెంట్ జగన్నాధరావు, ఏఎన్ఎం రేవతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్య సేవలు అందిస్తున్న దృశ్యం

వై.సుబ్బారెడ్డితో గండి రవికుమార్ తదితరులు

వైవి.సుబ్బారెడ్డిని కలిసిన వైసిపి నేత రవికుమార్

ప్రజాశక్తి-సబ్బవరం

ఉత్తరాంధ్ర స్థానిక ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డిని మంగళవారం ఉదయం విశాఖపట్నంలో పెందుర్తి నియోజకవర్గ వైసిపి నాయకులు గండి రవికుమార్, 95 వార్డ్ కార్పొరేటర్ ముమ్మన దేముడు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక సంస్థల ఎన్నికల గురించి చర్చలు జరిపారు. ఆయన వెంట వైసిపి నేతలు యడ్ల నాయుడు, మొగలిపురం ఉప సర్పంచ్ సిరపరపు వాసు ఉన్నారు.

సమస్యలపై డిఎస్‌పికి వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి

అనకాపల్లి పట్టణంలో నెలకొన్న పలు పోలీసు సంబంధిత సమస్యలపై మంగళవారం జిల్లా ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో డీఎస్పీ అప్పలరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ వీధులు, సందుల్లో తిరిగే వాహనదారులకు హెల్మెట్ లేదని కేసులు పెడితే ఎలా అని వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. షాప్ ముందు వాహనం పెడితే ఫోటో తీసి కేసులు రాస్తున్నారని, పార్కింగ్ ప్లేస్ చూపించి దానికి విరుద్ధంగా వాహనాలు పెడితే కేసులు రాయాలి తప్ప పార్కింగ్ ప్లేస్ లేకపోతే వాహనాలు ఎక్కడ పార్క్ చెయ్యాలని ప్రశ్నించారు. వీధులు, సందుల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు రాస్తున్నారని, కాని లర్గలే కార్లలో మందు కొట్టి డ్రైవ్ చేస్తున్న బడా బాబులు జోలికి వెళ్లటం లేదని పేర్కొన్నారు. ఈ సమస్యలపై దృష్టి సారించి వాహనదారుల ఇబ్బందులను అర్థం చేసుకొని న్యాయం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. స్పందించిన డిఎస్పి ట్రాఫిక్ సిబ్బందిని పిలిపించి మాట్లాడుతానని, సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు చిన్నియాదవ్, ఆళ్ల ప్రవీణ్ కుమార్, బొడ్డు సోమరాజు, బొబ్బిలి గోవిందరాజు, ఉప్పల సాయి, సాయిబాబు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా సంగీత శిక్షణ

ప్రజాశక్తి-చోడవరం : జిల్లా నాయీ బ్రాహ్మణ సంఘం, జిల్లా వాయిద్య కళాకారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వెంకన్నపాలెం నీలాద్రి లేఔట్‌లో ఉన్న కమ్యూనిటీ హాల్‌లో ఉచితంగా సంగీత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎస్‌విడిఎస్ సంస్థ అధినేత కర్రి జోగినాయుడు, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు కె.అప్పారావు దీనిని ప్రారంభించారు. జిల్లాలోని నాయీ బ్రాహ్మణ కుటుంబాలకు చెందిన పిల్లలు, పెద్దలు సంగీతాన్ని ఎటువంటి రుసుము లేకుండా నేర్చుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కందికుప్ప గోవిందరావు, పేకేటి వరప్రసాద్, పేరూరి సత్యనారాయణ, గుడివాడ వెంకటరావు, కొడమంచిలి దక్షిణేశ్వరరావు పాల్గొన్నారు.

ఫ్లోరోసిస్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని జమ్మాదులపాలెం హైస్కూల్లో మంగళవారం ఫ్లోరోసిస్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఫ్లోరోసిస్ నియంత్రణ అధికారి గిరిధర్ మాట్లాడుతూ ఫ్లోరోసిస్ ఏ విధంగా వ్యాపిస్తుందో బ్లాక్‌సాల్ట్, బ్లాక్ టీ, పొగాకు, బోర్‌వెల్ వాటర్ ఎక్కువగా వాడిన వారికి ఈ వ్యాధి వస్తుందని చెప్పారు. పిల్లలందరికీ ఈ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి, ఎఎన్ఎం చంద్రమ్మ, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న గిరిధర్

నేల కూలిన విద్యుత్ స్తంభాలు

ఆందోళన చెందుతున్న ప్రజలు

ప్రజాశక్తి- కె.కోటపాడు : మండలంలోని చౌడువాడ గ్రామంలో విద్యుత్ స్తంభాలు ఇటీవల కురిసిన వర్షాలకు నేలకొరిగాయి. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఆ గ్రామంలో జుత్తాడ వెళ్లే తారురోడ్డు వెంబడి నూతనంగా విద్యుత్తు లైను విద్యుత్ శాఖ అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. రోడ్డుకు ఒకవైపున సిమెంటు స్తంభాలు ఏర్పాటు చేసి వాటికి కొన్నిచోట్ల విద్యుత్ తీగల కూడా ఏర్పాటు చేశారు. ఒక పక్కన స్తంభాలు వేస్తూ విద్యుత్ వైర్లు అమర్చుతున్న క్రమంలో ఒక కిలోమీటర్ దూరంలో 5 స్తంభాల వరకు నేలపడ్డాయి. వాటికి విద్యుత్ వైర్లు అమర్చి ఉన్నందున ఆ మార్గాన వెళ్లే ప్రజలు ఒకసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. ఒకచోట స్తంభం చెట్టుపై వాలిపోయి ఉండగా మరికొద్ది చోట్ల అవి నేలపడ్డాయి.

ఈ స్తంభాలు లోతుగా కాకుండా పైపైనే వేయడం వలన ఇలాగా నేలకొరిగినట్లు ప్రజలు చెబుతున్నారు. ఈ మార్గం గుండా జుత్తాడ, గోవాడ, చోడవరం వెళ్లే ప్రజలతో పాటు గ్రామానికి చెందిన వారు ప్రతినిత్యం రాత్రులు, పగలు కాలిన, సైకిళ్లు, మోటార్ బైకులు, ఆటోలు, ట్రాక్టర్ల ద్వారా ప్రయాణం చేస్తూ ఉంటారు. విద్యుత్ సరఫరా ఇచ్చిన తర్వాత ఇదే విధంగా స్తంభాలు నేలపై పడినట్లయితే పెను ప్రమాదాలు సంభవిస్తామయని ఆందోళన చెందుతున్నారు. ఇప్పుడు వేస్తున్న స్తంభాలు లోతుగా వెయ్యడంతోపాటు వాటికి సిమెంటు కాంక్రీటు వేస్తేనే తప్ప లేకపోతే ప్రతిసారి వర్షాలు, గాలులు వేసినప్పుడు ఈ విధంగా స్తంభాలు నేల కూలిపోయే ప్రమాదం ఉంది. అదే జరిగితే రాత్రి సమయంలో పశువులు పాకకు వెళ్లే వారికి, పశువులకు ప్రాణ నష్టం సంభవించే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు పై విషయాలను దృష్టిలో పెట్టుకొని నూతనంగా వేస్తున్న విద్యుత్తు లైన్‌పై లోతుగా, కాంక్రీట్‌తో నాణ్యతగా వేయాలని ప్రజలు కోరుతున్నారు.

నేలకొరిగిన విద్యుత్ స్తంభం

ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

మాట్లాడుతున్న సిపిఎం నాయకులు శ్రీరామ్

ప్రజాశక్తి-అనకాపల్లి

ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని సిపిఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పదేళ్ల పాలనలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడంతో యువత పెడదోవ పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలైన రైల్వే, పోస్టల్, బ్యాంకింగ్, ఇన్‌కమ్ టాక్స్, స్టీల్ ప్లాంట్, ఇతర ప్రభుత్వ శాఖలో లక్షలాది పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. రైల్వేలో సుమారు నాలుగు లక్షల పోస్టులు వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్నాయని, వాటిని భర్తీ చేస్తానని చెప్పి అధికారం చేపట్టిన మోడీ నేటి వరకు ఎటువంటి నోటిఫికేషన్ ఇవ్వకపోవడంతో నిరుద్యోగులు నిరాశ చెందుతున్నారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేక మాదకద్రవ్యాలపై ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖ కేంద్రంగా తక్షణమే రైల్వే జోన్ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు. అనకాపల్లిలో జిల్లాలో ప్రభుత్వ ప్రైవేటు సంస్థలను నెలకొల్పి వాటి ద్వారా ఉద్యోగ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కాళ్ళ తేలయ్యబాబు, బోప్పే ఉమామహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

గోతులను పూడ్చుతున్న యువకులు

గుంతలను పూడ్చిన యువకులు

ప్రజాశక్తి-పరవాడ : గాజువాక-యలమంచిలి ప్రధాన మార్గంలో పరవాడ మండలం రావాడ పంచాయతీ పరిధి ధర్మరాయుడు పేట జంక్షన్ వద్ద రోడ్డుపై ఏర్పడిన పెద్ద పెద్ద గుంతలను రావాడ పంచాయతీకి చెందిన యువకులు స్థానికుల సహాయంతో మంగళవారం పుడ్చారు. ఈ ప్రాంతంలో ప్రమాదాలకు నిలయంగా ఉన్న పెద్ద పెద్ద గుంతలను ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ తరుణంలో యువకులు ముందుకొచ్చి స్థానికుల సహాయంతో ఈ గుంతలను పుడ్చాడాన్ని పలువురు అభినందించారు. ఇదే జంక్షన్ వద్ద నెల రోజుల క్రితం ఒక యువకుడు బైక్‌పై ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు గుంతను గమనించక పడిపోవడంతో ప్రాణాలు కోల్పోయాడని, పలువురు ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ ప్రాంతంలోని రోడ్డును బాగుచేయాలని వాహనదారులు, ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.

ఇన్‌స్పైర్ ఓరియంటేషన్ క్లాసు

ప్రజాశక్తి-కశింకోట : ఇన్‌స్పైర్‌పై ఓరియంటేషన్ క్లాసు కసింకోట డిపిఎన్ హైస్కూల్, నర్సీపట్నం జెడ్పీ హైస్కూల్ (మెయిన్)లో ఒకరోజు నిర్వహించడం జరుగుతుందని స్థానిక డిఎస్‌ఓ కాళీదాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయోగాత్మక సైన్స్ నమూనా ప్రతి ఏటా అందించే ఇన్స్పైర్ అవార్డుకు ఆన్లైన్లో దరఖాస్తు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవార్డుకు ఆరు నుండి పదవ తరగతి విద్యార్థులు అర్హులని, మూడు ఉన్నత పాఠశాల నుంచి ఐదు నమూనాను దరఖాస్తు చేయాలని, సెప్టెంబర్ 15 వతేదీ వరకు ఆన్లైన్లో స్వీకరించినట్లు పేర్కొన్నారు

దంత వైద్యశాల ప్రారంభం

ప్రజాశక్తి-అనకాపల్లి

విష్ణు గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్, భీమవరం విష్ణు డెంటల్ కళాశాల వారి సౌజన్యంతో తుమ్మపాలలో ఏర్పాటు చేసిన దంత వైద్యశాలను మంగళవారం ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, ఏపీ మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ దంతులూరి వివి గోపాలరాజు, మాజీ ఎమ్మెల్యే గోవింద సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, సీనియర్ వైద్యులు డాక్టర్ కార్తీక్ వర్మ, డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ఎటువంటి లాభా పేక్ష లేకుండా, సేవాభావంతో రాష్ట్రంలో 100 డెంటల్ ఆసుపత్రులను ప్రారంభించే కార్యక్రమంలో భాగంగా 42వ శాఖను ప్రారంభించినట్లు తెలిపారు. పేద, మధ్య తరగతి వర్గాలకు సాధారణ వ్యయాలతోనే అత్యంత ఆధునిక సౌకర్యాలతో దంత వైద్య సేవలు అందించనున్నట్లు చెప్పారు. ప్రముఖ దంత వైద్య నిపుణులు ఆన్లైన్ ద్వారా, టెలి మెడిసిన్ ద్వారా కూడా ఆసుపత్రిలో పరీక్షలు, చికిత్సలను పర్యవేక్షిస్తూ ఉంటారని చెప్పారు. ఆసుపత్రిని తుమ్మపాలలో ఏర్పాటు చేయడానికి కృషి చేసిన డివివి గోపాల రాజుని కొణతాల రామకృష్ణ, పీలా గోవింద సత్యనారాయణ, గ్రామస్తులు అభినందించారు.

ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లిలో ఇసుక ర్యాంపు (స్టాక్ పాయింట్)ను తక్షణం ఏర్పాటు చేసి భవన నిర్మాణ కార్మిక రంగాన్ని, కార్మికుల్ని ఆదుకోవాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక విధానాన్ని ప్రకటించడం అభినందనీయమే కానీ దానిని అమలు చేసే పద్ధతి లోపభూయిష్టంగా ఉందని ఏఐటీయూసీ అనకాపల్లి జిల్లా గౌరవాధ్యక్షులు వై.ఎన్. భద్రం, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు మొల్లేటి ఈశ్వరరావు, చిన్ని సత్తిబాబు, కే రామారావు, కే.గణేష్, ఎం.నూకేష్, ఎస్. సత్తిబాబు తెలిపారు. అనకాపల్లిలో ఇసుక స్టాక్ పాయింట్ లేకపోవడంతో నక్కపల్లి నుండి ఇసుక తెచ్చుకోవాల్సి వస్తుందని దీనివల్ల వినియోగదారుల పైన పెనుభారం పడుతుందని వారు రామకృష్ణకు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని ఖర్చులతో కలుపుకొని ట్రాక్టర్ ఇసుక రూ.6000కు దొరకగా, ఇప్పుడు అదే ట్రాక్టర్ ఇసుకకు రూ.9000 చెల్లించవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి కొణతాల స్పందిస్తూ వెంటనే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.

రాజుకు వైసిపి నేత భరత్ కుమార్ పరామర్శ

ప్రజాశక్తి - కశింకోట : మండలంలోని చింతలపాలెం గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు సియాద్రి రాజు ఇటీవల పాము కాటుకు గురైన సంగతి తెలుసుకున్న ఆ పార్టీ అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్ మంగళవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వైసిపి నేతలు మలసాల కిషోర్, కలగా గున్నయ్య నాయుడు, చింతలపాలెం గ్రామ సర్పంచ్ కొట్టె రాము, మలసాల కుమార్ రాజా, కోన నాగేశ్వరావు, షేక్ శ్రీను, కోన సోమినాయుడు, బుదిరెడ్డి బాబూరావు, అద్దంకి సతీష్, హనుమంతు వెంకట్ తదితరులున్నారు.

ఈశ్వరరావు కుటుంబానికి పరామర్శ

అనకాపల్లి : అనకాపల్లి మండలం పిసినికాడ పంచాయతీ బి.ఆర్.టి కాలనీకి చెందిన వైఎస్‌ఆర్‌సిపి నాయకుడు ద్వారపురెడ్డి ఈశ్వరరావుకి మతిస్థిమితం సరిగ్గా లేకపోవడంతో తిరుపతి రైల్వే స్టేషన్‌లో తప్పిపోయారు. ఆ విషయం తెలుసుకున్న అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ స్వయంగా ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులను పరామర్శించారు. ఈశ్వరరావు ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకొని ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మొల్లేటి శివాజీ, మలసాల కిషోర్, మలసాల కుమార్ రాజా, బుద్ధ నాగేశ్వరావు, పెద్దిశెట్టి రమేష్, దొడ్డి కుమార్ రాజా, నీలకంఠ లక్ష్మి, నరేంద్ర, పోలిశెట్టి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్న మోడీ సర్కారు

ప్రజాశక్తి-దేవరాపల్లి : వామపక్షాల ఒత్తిడితో యుపిఎ ప్రభుత్వం తీసుకొచ్చిన దేశంలో అత్యంత ప్రతిష్టాత్మక చట్టం ఉపాధి హామీని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.వెంకన్న మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. దేశంలో వ్యవసాయ కూలీల ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చడం కోసం తీసుకొచ్చిన ఈ చట్టానికి మోడీ ప్రభుత్వం ఏటా నిధులు తగ్గిస్తూ వస్తుందని పేర్కొన్నారు. 2023-2024 సంవత్సరంలో పనులు చేసిన కూలీలకు రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాది రూపాయలు బకాయిలు చెల్లించాల్సి ఉందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మే 13 నుండి దాదాపుగా ఆరు వారాలు నుండి ఎనిమిది వారాల వరకు కూలీలకు వేతన బకాయిలు ఉన్నాయని పేర్కొన్నారు. అనకాపల్లి జిల్లాలోనే రూ.129.50 కోట్లు బకాయిలు ఉన్నట్లు తెలిపారు. వెంటనే ఉపాధి హామీకి నిధులు విడుదల చేసి వేతన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

అయోమయంలో సమగ్ర భూసర్వే

- రీసర్వే రద్దు చేసిన కూటమి ప్రభుత్వం
- అర్థాంతరంగా ఆగిపోవడంతో కొత్త కష్టాలు
- పంటరుణాలు, ఇతర లావాదేవీలకు ఇక్కట్లు
- పరిష్కారం కోసం రైతుల ఎదురుచూపులు

భూయాజమాన్య హక్కు చట్టాన్ని రద్దుచేసిన రాష్ట్ర ప్రభుత్వం, సమగ్ర సర్వే నిలిపేసింది. పట్టాదారు పాసుపుస్తకాలపై గతంలో జగన్ ఫొటో ఉండగా, వాటి స్థానంలో ప్రభుత్వ రాజముద్రతో కొత్తగా జారీకి సన్నాహాలు చేసింది. అయితే సమగ్ర భూసర్వే అనంతరం హద్దులుగా పాతేందుకు జగన్ బొమ్మ, పేరుతో ఉన్న రాళ్లు ఇప్పటికే దాదాపు అన్ని గ్రామాలలోనూ కుప్పలు తెప్పలుగా ఉన్నాయి. సమగ్రసర్వేను రద్దు చేసిన నేపథ్యంలో వాటిని ఏం చేయాలనే దానిపై ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతోంది. సంధికాలంలో రైతులు ఇక్కట్లు పడక తప్పడం లేదు.

ప్రజాశక్తి - కోటవురట్ల : గత వైసిపి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపట్టిన సమగ్ర భూ సర్వే నిలిపివేయడంతో మండలవ్యాప్తంగా విభిన్న చర్చ కొనసాగుతుంది, కొన్ని సమస్యలు తాత్కాలికంగా పరిష్కారమైనా, చాలావరకు సమస్యలుఅలాగే మిగిలిపోయాయి, సార్వత్రిక ఎన్నికల అనంతరం కూటమి ప్రభుత్వం రీసర్వే నిలిపివేస్తూ ప్రకటన జారీ చేసింది. మండల వ్యాప్తంగా 19 సచివాలయాలు, 25 గ్రామపంచాయతీలు ఉన్నాయి, మండలంలో 21 రెవెన్యూ గ్రామాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు, మండల తాహసిల్దార్ వెంకటరమణ రీసర్వేపై ఇచ్చిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి ఇటీవల చేపట్టిన సమగ్ర రీసర్వే 13 రెవెన్యూ గ్రామాల్లో పూర్తయింది. 13 రెవెన్యూ గ్రామాలకు గాను 27,826 ఎల్పీఎం నెంబర్లు ఉండగా, 14008 ఖాతాలు, 6025 సర్వే నంబర్లుకు, 10763 సబ్ డివిజన్లుగా విభజించారు, 11530 పట్టాదారు భూమిగా గుర్తించగా, ఇందులో ప్రభుత్వ భూమి 3411-908 ఎకరాలుగా గుర్తించారు, భూ సర్వేలో భాగంగా 14,850 సరిహద్దు రాళ్లను సిద్ధం చేయగా 11140 వరకు పాతారు. దీనికి రూ.17 61,000 ఖర్చు అయినట్లు అధికారులు వెల్లడించారు, మండలంలోని పి రామన్నపాలెం రాజుపేట, సుంకుపూరు, జల్లూరు,ఎండపల్లి, అన్నవరం, తంగేడు, లింగాపురం, కెబి అగ్రహారం ,బాపిరాజు కొత్తపల్లి, కోటవురట్ల పాములవాక గ్రామాల్లో దాదాపు సర్వే పూర్తయింది. సర్వే నిమిత్తం 13 మంది గ్రామ సర్వేయర్లు నియమించారు, సర్వే పూర్తయిన గ్రామాలలో ఒక్క సర్వే రాయిని పాతేందుకు రూ.150 వరకు ఖర్చు చేసినట్లు తెలిపారు, సర్వే పూర్తి అయిన గ్రామాలలో కొన్ని ఖాతాలు సక్రమంగా లేకపోవడంతో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ సక్రమంగా జరగట్లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు, అదేవిధంగా రుణాలు తెచ్చుకునేందుకు కూడా వీలు లేక అవస్థలు పడుతున్నారు, కొలువు తీరిన కూటమి కొత్త ప్రభుత్వం సర్వే పనులు నిలిపి వేసింది, సర్వే సమస్యలను భూ సమస్యలను పరిష్కరిస్తుందని కూటమి ప్రభుత్వం వైపు రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

ఎక్కడికక్కడే కుప్పలు తెప్పలుగా దర్శనమిస్తున్న సర్వేరాళ్లు

సర్వే పనులు పరిశీలిస్తున్న ఆర్డిఒ జయరాం (ఫైల్)

పేరెంట్స్ కమిటీ ఎన్నికలపై కసరత్తు

సమావేశమైన కూటమి నేతలు

ప్రజాశక్తి- నక్కపల్లి : ప్రభుత్వ పాఠశాలల పేరెంట్స్ కమిటీ ఎన్నికలపై మండలంలోని గొడిచెర్ల గ్రామంలో క్లస్టర్ పరిధిలోని కూటమి శ్రేణులతో తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈనెల 8వ తేదీన జరగబోయే పేరెంట్స్ కమిటీ ఎన్నికల్లో పాఠశాల అభివృద్ధికి పాటుపడే తల్లిదండ్రులనే కమిటీ చైర్మన్, సభ్యులుగా ఎన్నుకోవాలన్నారు. అందరూ కలిసి సమిష్టిగా సూచించిన వ్యక్తులను ఎన్నుకోవాలని సూచించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి వైబోయిన రమణ, నానేపల్లి రాఘవ,దార్ల నాగరాజు,దార్ల కృష్ణ,మారిశెట్టి నానాజీ,వక్కుర్తి నాగు,వక్కుర్తి రాజు,కరణం సూరిబాబు,గండేడి రమేష్ పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను ప్రభుత్వాలు నెరవేర్చాలి

సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనారాయణమూర్తి

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చే చర్యలు చేపట్టాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ. సత్యనారాయణమూర్తి డిమాండ్ చేశారు. ఉద్యమాలకు ఊపిరి పోసే సిపిఐ బలోపేతంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పార్టీ క్యాడర్‌ను పెంచాలన్నారు. మంగళవారం స్థానిక కృష్ణా ప్యాలెస్‌లో జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ అధ్యక్షతన సిపిఐ జిల్లా సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ బలోపేతంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలన్నారు. డిసెంబర్ 25 నాటికి సిపిఐ ఏర్పడి వందేళ్ళ పూర్తవుతున్న వేళ శత వసంతాల వేడుకకు సిద్ధమవుతున్న తరుణంలో ప్రజల భాగస్వామ్యంతో పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలన్నారు. కేంద్రంలో ఏర్పడిన బిజెపి ప్రభుత్వ విధానాలపై విరుచుకుపడ్డారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్రాల్లో డబుల్ ఇంజెన్ సర్కార్ ఉండటంతో రాష్ట్రంలో కీలకమైన పోలవరం, విశాఖ స్టీల్ ప్లాంట్, విశాఖ రైల్వే జోన్, అమరావతి రాజధాని నిర్మాణం పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఇటీవల పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నిధుల వరద పారిస్తామని ప్రకటించి, చివరకు అమరావతి రాజధాని నిర్మాణం కోసం 15వేల కోట్లను అప్పుగా ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి.ఈశ్వరయ్యచ జిల్లా సహాయ కార్యదర్శి రాజాన దొరబాబు, రామునాయుడు, సిపిఐ జిల్లా నాయకులు మాకిరెడ్డి రాము నాయుడు, పట్టణ కార్యదర్శి జి.గురు బాబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రావు జగ్గారావు, ఏఐఎస్ఎఫ్ నుంచి రాధాకృష్ణ పాల్గొన్నారు.

తల్లిపాలు పిల్లలకు ఆరోగ్యకరం

పలు గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి- గొలుగొండ : మండలంలోని కృష్ణదేవిపేట పిహెచ్‌సి వద్ద వైద్యాధికారి గాయత్రి, ఐసిడిఎస్ అధికారులు ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవాం అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాతకృష్ణదేవిపేటలో తల్లిపాల ఆవశ్యకతను తల్లులకు వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సత్యశ్రీ, సత్యవతి,ం ాఘవ, పంచాయతీ కార్యదర్శి కిరణ్మయి, ఎంఎల్ హెచ్ పి అనుష, ఏఎన్ఎం లక్ష్మి, మహిళా పోలీస్ మాధవి నీలిమ, అంగన్వాడి టీచర్లు మంగ, అచ్చియమ్మ, సత్యవతి, వరలక్ష్మి, దుర్గ పాల్గొన్నారు. ఏఎల్ పురం గ్రామంలో తల్లిపాల అవశ్యకతపై అవగాహన కల్పించారు.

ఎఎల్.పురంలో తల్లిపాల వారోత్సవాలు

యలమంచిలి : పుట్టిన పిల్లలకు తొలి రోజునుంచే తల్లి పాలు పట్టడం ద్వారా సకల ఆరోగ్యాలు సమకూరుతాయని యలమంచిలి ఐసిడిఎస్ సిడిపిఓ ఇందిరాదేవి అన్నారు. మండలంలోని లైనుకొత్తూరు ఐసిడిఎస్ కార్యాలయంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ ఝాన్సీరాణి, ఎఎన్ఎం రేవతి, సూపర్‌వైజర్లు సుహాసిని, షేక్ రంజాన్‌బీబీ, వెలుగు ఆర్పీలు పాల్గొన్నారు.

సబ్బవరం : మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా సబ్బవరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ స్థాయిలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. సిడిపిఓ లలిత కుమారి, ఎంపిడిఒ ఎస్.రామ్మోహన్ రావు, ఈవోపీఆర్డీ మహేష్, ఏవో షేక్ బాబురావు, సిహెచ్ఓ స్వర్ణలత, ఐసిడిఎస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కె.కోటపాడు : మండలంలోని గొట్లాం సెక్టార్ పరిధి గ్రామాల్లో అంగన్వాడీ సెంటర్ల వర్కర్లకు మంగళవారం తల్లిపాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ ఎల్.బి.సుశీల, అంగన్వాడి వర్కర్లు జిఎంఎస్‌కే శ్రమంతి, పాతవలస, మర్రివలస, శృంగవరం, వెంకటలక్ష్మి, ఆర్.లక్ష్మి, వెంకటలక్ష్మి, జి.నాగమణి, సిహెచ్ కామలక్ష్మి, అంగన్వాడీ ఆయాలు, ఏఎన్ఎంలు, ఆశాలు, పాల్గొన్నారు.

వడ్డాది : బుచ్చయ్యపేట మండలం వడ్డాది సెక్టర్ పరిధిలో వడ్డాది సచివాలయం వద్ద తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ లబ్ధిదారులతో కలిసి ర్యాలీలు నిర్వహించే ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి, వైద్యాధికారి మౌనిక, వైద్య సిబ్బంది హెచ్‌వి అమ్మాజీ అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

పద్మనాభం : మండలంలోని మద్ది గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న అంగనవాడీ కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలను నిర్వహించారు. వారోత్సవాల్లో వికె.పాలెం, బిహెచ్.పురం, రెల్లి కాలనీ, విజయరాంపురం, తిమ్మాపురం, తునిపాలెం. గ్రామాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొని తల్లిపాలు ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్త రాజీనామా

ప్రజాశక్తి-గొలుగొండ: గొలుగొండ మండలం కొంకసింగి అంగన్వాడీ -2 కార్యకర్త మానస రాజీనామా చేసినట్లు సిడిపిఒ శ్రీగౌరి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానస రాజీనామాతో అంగన్వాడీ టీచర్ పోస్టు ఖాళీ ఏర్పడిందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ పోస్టును భర్తీ చేస్తామని వెల్లడించారు. రాజీనామాకు కారణాలను వెల్లడించలేదు.

28 వరకు ఓపెన్ స్కూల్ ప్రవేశాలు

ప్రజాశక్తి - చీడికాడ : ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా డైరెక్టుగా 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదవాలనుకునేవారు ఈ నెల 28వరకు ప్రవేశాలకు అవకాశం ఉందని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఎంఇఒ బొంజుబాబు తెలిపారు. మంగళవారం దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డైరెక్ట్‌గా టెన్త్ లేదా ఇంటర్మీడియట్ చదవాలనుకునే వ్యక్తులు తగిన అర్హతలుంటే , ఈనెల 28 తేదీలోగా దగ్గరలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలను గానీ, మండల విద్యాశాఖ అధికారిని గానీ సంప్రదించి దరఖాస్తు చసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని చదువుపై ఆసక్తి ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వార్డు సచివాలయాల రిజిస్టర్లు పరిశీలన

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి మూడో వార్డు పరిధిలోని పలు సచివాలయాలను మంగళవారం డిఎల్‌డిఒ బి.లక్ష్మీపతి సందర్శించి రిజిస్టర్లను పరిశీలించారు. జివిఎంసి మూడో వార్డు ఎగువపేట, స్మిత్ వీధి, అప్పికొండ వీధి వార్డు సచివాలయాల్లో సిఎల్ రిజిస్టర్, మూవ్‌మెంట్ రిజిస్టర్ తదితరాలను పరిశీలించారు.

విగ్రహాలకు ముసుగులు

ప్రజాశక్తి -తగరపువలస : స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో భాగంగా స్థానిక జంక్షన్, వై.జంక్షన్‌లో ఉన్న ఎన్‌టిఆర్, వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహాలకు ముసుగులు తొడిగారు.

హైస్కూల్‌ను పరిశీలించిన డిఇఒ

ప్రజాశక్తి -ఆనందపురం : ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పిఎంశ్రీ స్కూల్ ప్రాజెక్టుకు ఎంపిక కావడంతో మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారి చంద్రకళ పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలో ఐదు పాఠశాలల్లో ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చిట్టివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెందుర్తి, జివిఎంసి రైల్వే న్యూ కాలనీ పాఠశాల, పద్మనాభం మండలం రేవిడి వెంకటాపురం పాఠశాల పిఎంశ్రీకి ఎంపికయ్యాయని తెలిపారు. ఎంపికైన పాఠశాలలకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకమైన నిధులతో స్పోర్ట్స్ డెవలప్‌మెంట్, పలు రకాల ల్యాబ్‌లు, గ్రంథాలయాలు, క్రీడా మైదానం, పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తారన్నారు. ఆనందపురం క్రీడా మైదానానికి మొదటగా రూ.లక్ష మంజూరైనట్లు తెలిపారు. దశలవారీగా అన్ని సౌకర్యాలూ కల్పించి పాఠశాలను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఒ గంగరాజు, హెచ్‌ఎం రామకృష్ణ పట్నాయక్, పిఇటి ప్రసాద్ పాల్గొన్నారు

ఇ-ఆశా యాప్‌పై అవగాహన

ప్రజాశక్తి -మధురవాడ: జివిఎంసి 7వ వార్డు స్వతంత్ర నగర్ యుపిహెచ్‌సిలో ఇ-ఆశా యాప్‌పై ఆశాలకు అవగాహన కల్పించారు. వైద్యాధికారి పి.మానస మాట్లాడుతూ, ఈ నెల 20న నులిపురుగుల నిర్మూలన, బిసిజి వాక్సినేషన్, ఒఆర్ఎస్ ప్రోగ్రాం, తల్లిపాలు వారోత్సవాలు, మలేరియా, డెంగీ నివారణపై అవగాహనా కల్పించారు. ఎఎన్ఎంలు పి.కాసులమ్మ, ఇ.సత్యవతి, యు.రాజేశ్వరి, కె.అలేఖ్య, బి.వాసంతి పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవులు కేటాయించాలి

ప్రజాశక్తి -కొత్తకోట : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం నియమించే నామినేటెడ్ పదవులలో ప్రభుత్వంలో భాగస్వామ్యమైన బిజెపికి పదిశాతం పోస్టులు ఇవ్వాలని చోడవరం నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కందర్ప రమణమూర్తి డిమాండ్ చేశారు. మంగళవారం రావికమతం మండల కేంద్రంలోని శివాలయం ఆవరణలో బిజెపి మండలకార్య కర్తల సమావేశంలో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో కమిటీలు వేసి పార్టీని బలోపేతం చేయాలన్నారు.ప్రధాని పిలుపు మేరకు ప్రతిఒక్కరూ అమ్మ పేరుతో మొక్క నాటి సంరక్షించాలని కోరారు. ఆగస్టు 15సందర్భంగా ప్రతి ఇంటి వద్ద జాతీయజెండా ఎగరాలని, గ్రామాలలో దీనిపై విస్తృత ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిలర్ గల్లా రాజేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు గుటాల చిన్న, జిల్లా కార్యదర్శి దూది రాజేష్, ప్రధాన కార్యదర్శి, దంట్ల సత్యనారాయణ,వైస్ ప్రెసిడెంట్ వీరమళ్ళ శ్రీనివాసరావు, నక్కా సత్యనారాయణ పాల్గొన్నారు.

ముళ్ల పొదల మధ్య ఐసిడిఎస్ కార్యాలయం

దారితెన్నూ లేని చోట ఏర్పాటు ... భయాందోళనలో ఉద్యోగులు, అంగన్వాడీలు

సరైన దారిలేని చోట, తుప్పలు మధ్య ఐసిడిఎస్ కార్యాలయం

ప్రజాశక్తి -నక్కపల్లి: నక్కపల్లిలోని ఐసిడిఎస్ కార్యాలయం చుట్టూ ముళ్ళపొదలు ఆవరించి ఉండడంతో కార్యాలయ ఉద్యోగులు, అంగన్వాడి కార్యకర్తలు, సిబ్బంది భయందోళన చెందుతున్నారు. గతంలో ఈ కార్యాలయం అద్దె భవనంలో కొనసాగించేవారు. కొన్నేళ్ళ క్రితం నక్కపల్లి వారపు సంత ఆవరణంలో సొంత భవనం నిర్మించారు. నక్కపల్లితో పాటు ఎస్ రాయవరం, పాయకరావుపేట, కోటవురట్ల మండలాలకు ఇదే ప్రధాన కార్యాలయం.

కార్యాలయం చుట్టూ పెద్ద ముళ్ళ చెట్లు ఆవరించి ఉన్నాయి .దీంతో కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, అంగన్వాడీ వర్కర్స్ అక్కడికి వెళ్లాలంటేనే భయపడుతున్నారు. ఈ కార్యాలయంలోనే నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల అంగన్వాడి వర్కర్స్‌కు సమావేశాలు నిర్వహిస్తూ ఉంటారు. అంతే కాకుండా అంగన్వాడీ కేంద్రాలకు తరలించే పోషకాహారాన్ని ఈ కేంద్రంలోని స్టాకు పెట్టుకుంటారు. అయితే కార్యాలయం చుట్టూ ముళ్ళ చెట్లు ఆవరించి ఉండటంతో విష సర్పాలు కార్యాలయంలోనికి చొరబడే అవకాశాలు ఉందని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, అంగన్వాడి వర్కర్స్ కలవరపడుతున్నారు. అంతేకాక కార్యాలయానికి రహదారి సౌకర్యం కూడా సరిగ్గా లేదు. వర్షం కురిసినప్పుడు ఉద్యోగులు రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడే పరిస్థితి ఉంది. .వర్షం కురిస్తే, కార్యాలయం ఎదురుగా ఉన్న రోడ్డు బురదమయంగా మారడంతో వాహనాల ద్వారా స్టాకును అంగన్వాడి కేంద్రాలకు తరలించేందుకు సిబ్బంది ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు . తక్షణమే అధికారులు స్పందించి, అంగన్వాడీ ప్రాజెక్టు కార్యాలయంలో నెలకొన్న ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు .

సమస్యల పరిష్కారానికి వినతి

వినతిపత్రం ఇస్తున్న గురుకుల అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ : తమ సమస్యలు పరిష్కరించాలని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాల ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు మంగళవారం శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సాంఘిక సంక్షేమ, బీసీ, ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్, గర్ల్స్ హాస్టల్స్‌లో పనిచేస్తున్న పురుష ఔట్ సోర్సింగ్ సిబ్బందిని తొలగించి అక్కడ మహిళా సిబ్బందిని నియమించా లన్నారు. అదేవిధంగా బాయ్స్ హాస్టల్స్‌లో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని తొలగించి అక్కడ పురుషులను నియమించా లన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఎన్నో సంవత్సరాల నుండి పనిచేస్తున్న కొంతమంది కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. తక్కువ వేతనాలతో పనిచేస్తున్న వారికి స్వస్థలంలోనే దగ్గర్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాల్లోగానీ, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్‌లో కానీ సర్దుబాటు చేయాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

ఎట్టకేలకు విద్యుత్ లోఓల్టేజీకి చెక్

26వ వార్డులో ఏర్పాటు చేస్తున్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ :నర్సీపట్నం మున్సిపాలిటీ 26వ వార్డులో లోఓల్టేజ్ సమస్యను మంగళవారం పరిష్కారమైంది. శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సతీమణి, వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి సొంత నిధులతో విద్యుత్ శాఖ అధికారులు నూతన ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. దీంతో లోవోల్టేజీ సమస్యకు పరిష్కారం లభించింది. దీంతో వార్డు ప్రజలు కొరుప్రోలు శ్రీనుతో పాటు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

నర్సీపట్నం మున్సిపాలిటీ రామారావుపేటలో సబ్ కలెక్టర్ కార్యాలయం వెనుక వీధిలో కొన్నేళ్లుగా నెలకొన్న లోఓల్టేజీ సమస్యపై ఎట్టకేలకు విద్యుత్‌శాఖ అధికారులు స్పందించారు. లోఓల్టేజీ సమస్యతో ఈ ప్రాంతీయులు పడుతున్న ఇబ్బందులపై స్థానిక అల్లుపెద్దింటి రవికుమార్ ఎపిఇపిడిసిఎల్ డిఇఇ, ఎడిఎకు ఎన్నో వినతులు అందించారు. ఎట్టకేలకు విద్యుత్ శాఖ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేసి విద్యుత్ అధికారులకు, రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు..

టేకు ప్లాంటేషన్‌ను పరిశీలించిన సిసిఎఫ్

పరిశీలిస్తున్న సిసిఎఫ్ శ్రీకాంత్‌నాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-గొలుగొండ : గొలుగొండ బీట్ పరిధిలో అచ్చియ్యపేట వద్ద కొత్తగా ప్లాంటేషన్ చేసిన టేకు తోటను విశాఖ సర్కిల్ సిసిఎఫ్ శ్రీకాంత్ నాథ్ రెడ్డి, యలమంచిలి సబ్ డిఎఫ్ఓ సునీల్ కుమార్, ట్రైనీ ఐఎఫ్ఎస్ అబ్దుల్ రవూఫ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. అటవీ రక్షణలో బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.కార్యక్రమంలో కేడీ పేట, గొలుగొండ సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

కల్యాణపులోవ నీరు విడుదల

రిజర్వాయర్ నుంచి సాగు నీరు విడుదల చేస్తున్న డిఇఇ

ప్రజాశక్తి -కొత్తకోట : రావికమతం మండలం కళ్యాణపులోవ జలాశయం నుంచి ఖరీఫ్ సీజన్ వరిపంట సాగుకు నీటిని మంగళవారంనీటిపారుదలశాఖ డిఇఇ స్వామినాయుడు ఆధ్వర్యంలో నీటిని విడుదల చేసారు. ఈ సందర్భంగా డిఇఇ స్వామినాయుడు మాట్లాడుతూ జూలై నెల రెండవ వారంలో వరినాట్లు వేసేందుకు ఏర్పాట్లు చేసినప్పటికీ ఈఏడాది వర్షాలు సరియైన సమయంలో పడకపోవడంతో సాగు రైతులు నిరాశలో ఉన్నారన్నారు. ప్రస్తుతం వరినాట్లు వేసే సమయం కావడం, జలాశయంలో నీరు సమృద్ధిగా ఉండటంతో వర్షాలతో సంబంధం లేకుండా నీరు వదలాలని ఆయకట్టు రైతులు, ఈ ప్రాంత ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి చేసిన మేరకు జిల్లా స్థాయి అధికారులు నుంచి ఆమోదం లభించిందని తెలిపారు. జలాశయం కాలువల వద్ద సిబ్బంది అప్రమతంగా ఉండాలని సూచించారు. ఎఇఇ సత్యనారాయణ దొర మాట్లాడుతూ జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 460 అడుగులు కాగా ప్రస్తుతం మంగళవారం నాటికి 459.0అడుగులు నీరు వుందన్నారు.వరి నాట్లు వేసేందుకు హెడ్ స్లూయిజ్ ద్వారా రోజుకు 25 క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నట్లు చెప్పారు.రైతుల అవసరం మేరకు నీటి విడుదలను పెంచుతామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు,ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో కూటమి పోటీ అవివేకం

ఉమ్మడి విశాఖ స్థానిక ఎమ్మెల్సీ వైసిపి అభ్యర్థి బొత్స సత్యనారాయణ

మాట్లాడుతున్న బొత్స సత్యనారాయణ

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్ : ఉమ్మడి విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి పోటీ చేయడం అవివేకమే అవుతుందని వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ అన్నారు. మంగళవారం నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ఎంపీపీ, మున్సిపల్ కౌన్సిలర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 400 ఓట్లు మెజార్టీ స్పష్టంగా కనిపిస్తుంటే, కూటమి ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థిని పెట్టాలనుకోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. గడిచిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి కన్నా కేవలం 50 ఓట్లు అధికంగా ఉన్నాయనే కారణంతో అప్పట్లో వైసిపి అధికారంలోఉండడంతో పోటీకి దిగలేదన్నారు. ఇపుడు 400పైచిలుకు ఓట్ల వ్యత్యాసం ఉన్నప్పటికీ పోటీకి దిగడం శోచనీయమన్నారు.. ఈ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా తనను గెలిపించడం ద్వారా పార్టీ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సమావేశంలో మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, మాజీ మంత్రి కరణం ధర్మశ్రీ, నాగేశ్వరరావు, చోడవరం మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, మాజీ ఎమ్మెల్సీ డివి.సూర్యనారాయణరాజు, రుత్తల ఎర్రాపాత్రుడు(బాబులు), చింతకాయల సన్యాసిపాత్రుడు, బోళెం నర్సింహమూర్తి పాల్గొన్నారు.

యోగాతో బహుళ ప్రయోజనాలు

యోగా శిక్షణ ఇస్తున్న రాంబాబు

ప్రజాశక్తి- నక్కపల్లి : నిత్యం యోగా చేయడం వల్ల బహుళ ప్రయోజనాలు పొందవచ్చునని ఉపమాక వెంకన్న ఆలయ మాజీ ఛైర్మన్, టిడిపి యువ నాయకులు కొప్పిశెట్టి బుజ్జి అన్నారు. మంగళవారం మండలంలోని ఉపమాకలో వెంపాడు ఆయుర్వేద ఆస్పత్రి యోగా టీచర్ దవరసింగి రాంబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత యోగా శిక్షణా తరగతులను బుజ్జి ప్రారంభించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం యోగా చేయడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు.చక్కటి ఆరోగ్యం, దీర్ఘ కాలిక వ్యాధుల నుంచి ఉపశమనం కలుగుతుందన్నారు. యోగ శిక్షణ తరగతులను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.యోగా టీచర్ రాంబాబు పలు ఆసనాలు,ప్రాణాయామం, ధ్యానం వంటి వాటిపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రగడ వీరబాబు, కొప్పిశెట్టి హరి, నరిశే దిలీప్ పాల్గొన్నారు.

లారీ ఎక్కిన విమానం

ఆశ్చర్యకరంగా తిలకించిన ప్రజలు

లారీపై తరలిస్తున్న విమానం

ప్రజాశక్తి- నక్కపల్లి : నక్కపల్లి జాతీయ రహదారిపై లారీపై విమానం తరలిస్తున్న దృశ్యాన్ని స్థానికులు ఆశ్చర్యకరంగా తిలకించారు .కొలకత్తా డండం ఎయిర్ పోర్టు నుండి నిరుపయోగంగా ఉన్న విమానాన్ని లారీపై చెన్నై తరలిస్తున్నారు. మంగళవారం నక్కపల్లి చేరుకుంది. నిరుపయోగంగా ఉన్న విమానంలో చెన్నై లో రెస్టారెంట్ నిర్వహించేందుకు చెన్నై తీసుకువెళుతున్నట్లు లారీ డ్రైవర్ తెలిపాడు. కాగా విమానాన్ని దూరంగా ఆకాశంలోనే తప్ప, ఇంత దగ్గరలో చూడని వారెందరో రోడ్డుపై లారీలో ప్రయాణిస్తున్న విమానాన్ని తిలకించి, సంభ్రమాశ్చర్యాలకు గురయ్యారు.

జల్లూరు వంతెన పనుల్లో కదలిక

జల్లూరు వంతెన వద్ద పనులు చేస్తున్న కూలీలు

ప్రజాశక్తి -కోటవురట్ల: అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ చొరవతో ఎట్టకేలకు జల్లూరు వంతెన నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి, దీంతో మండల వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు, గత టిడిపి ప్రభుత్వ హయాంలో రూ.నాలుగు కోట్లతో నిర్మాణపనులు ప్రారంభించినా, అసంపూర్తిగా వంతెన నిర్మాణం నిలిచిపోయింది. దీనిపై ఎన్నోసార్లు అధికారులు, నేతలకు విన్నవించినా, వివిధ రూపాల్లో ఆందోళనలు చేసినా ఎటువంటి ఫలితం లేకపోయింది.

ఇటీవల సార్వత్రిక ఎన్నికల సమయంలో ప్రచారానికి వచ్చిన అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్‌కు సమస్యను విన్నవించగా, అప్పట్లోనే జల్లూరు వంతెన పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట మేరకు ఎన్నికల అనంతరం అసంపూర్తిగా వున్న వంతెనను నెల రోజులు తిరగకముందే వచ్చి పరిశీలించారు. అధికారులకు అంచనా ప్రతిపాదనలు వేయాలని ఆదేశించగా, రూ.4.90 కోట్లుతో ప్రతిపాదనలో పంపారు. నిధులు మంజూరు కానప్పటికీ ఎంపీ చొరవతో పనులు వేగవంతం చేస్తున్నారు, అయితే మంజూరు కావలసిన నిధులలో సుమారు గతంలో నిర్మాణం చేపట్టిన గుత్తేదారుకు దాదాపు రూ.2కోట్లు వరకు బిల్లులు చెల్లించాల్సి ఉందని రహదారులు భవనాల ఇంజనీర్ రెడ్డి తెలిపారు, అయితే అసంపూర్తి వంతెన నిర్మాణ పనులు చేపట్టడంతో మండల వ్యాప్తంగా ఆనందం వ్యక్తం